తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్ధిపేట

జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్

గురువారం
19 మార్చి 2026

పేజీలు : 12

Follow :


# వినియోగంలోకి సమీకృత మార్కెట్ యార్డ్

**- భారీగా తగ్గించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ షాపుల కిరాయిలు**

**- వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ వెల్లడి**



వనపర్తి బ్యూరో మార్చ్ 18 జనం సాక్షి
వనపర్తి జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో గల ఇంటిగ్రేటెడ్ మార్కెట్ షాపుల కిరాయిలను భారీగా తగ్గిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మార్కెటింగ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసిందని వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. గతంలో ఈ షాపులో కిరాయిలు అధికంగా ఉన్నందున వ్యాపారస్తులు ముందుకు రాకపోవడంతో ఈ షాపుల కిరాయిలు తగ్గించాలని, స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తో పాటు జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఈ షాపులో కిరాయిలు తగ్గించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ గా తాను విన్నవించడం జరిగిందని,, వెంటనే స్పందిస్తూ ఈ సమీకృత మార్కెట్ షాపుల కిరాయిలు తగ్గించే విధంగా కృషి చేయడం అభినందనీయమని అన్నారు.ఎన్నో సంవత్సరాల నుంచి నిరుపయోగంగా ఉన్నాయని ,నిరుపయోగంగా ఉన్న



షాపులను వినియోగంలోకి తీసుకురావడంలో ఎమ్మెల్యే తో పాటు జిల్లా కలెక్టర్ కృషి ఎంతో ఉందని, అన్నారు. కిరాయిలు అధికంగా ఉండడంతో వ్యాపారస్తులు ముందుకు రాకపోవడం వల్ల వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి స్పందిస్తూ వనపర్తి జిల్లా కేంద్రంలో వివిధ వ్యాపారాలు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్న వ్యాపారస్తుల కోసం ఎమ్మెల్యే కనికరించి తెలంగాణ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ మార్కెటింగ్ అధికారులతో మాట్లాడి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్ లో నిర్మించిన,, షాపుల కిరాయిలను భారీ మొత్తంలో సగానికి మిగతా7లో






# రైతులు గ్యాస్ పైప్‌లైన్ లీకేజీ కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి



**ఏదైనా గ్యాస్ లీకేజ్ గుర్తిస్తే సమాచారం ఇవ్వాలి**

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

వనపర్తి బ్యూరో మార్చ్ 18 జనంసాక్షి
ఎల్‌పీజీ గ్యాస్ పైప్‌లైన్ వద్ద 18 మీటర్ల పరిధిలో ఎటువంటి తవ్వకాల పనులు చేయరాదని రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు. బుధవారం వనపర్తి మండల పరిధిలో పెద్ద గూడెం గ్రామంలో హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ హెచ్పిసిఎల్ ఇంటర్మీడియట్ పిగ్గింగ్ స్టేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆఫ్‌సైట్ మాక్ డ్రిల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మిగతా2లో

# నిబద్ధతతో పనిచేయాలి

**లేకుంటే సెలవు పెట్టి వెళ్ళాలి**

**వనపర్తి పట్టణ తాగునీటి సరఫరాపై ప్రత్యేక సమీక్ష సమావేశంలో**

**ఎమ్మెల్యే మేఘారెడ్డి మున్సిపల్ అధికారులపై ఆగ్రహం**



వనపర్తి బ్యూరో మార్చి 18 జనం సాక్షి
వేసవిని దృష్టిలో ఉంచుకొని వనపర్తి పట్టణంలోని తాగునీటి సరఫరాపై వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి బుధవారం మున్సిపల్ అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాగునీటికి సంబంధించిన పలు అంశాలపై అధికారులతో చర్చించారు. రామన్ పాడు, ఎర్రగట్టు, కానాయపల్లి, గుంపుగట్టు ల మిగతా6లో

# ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు : మంత్రి జూపల్లి



గద్వాల నడిగడ్డ,మార్చి 18 (జనం సాక్షి)
ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రజలకు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు 'శ్రీ పరాభవ' నామ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది మన వారసత్వపు పండుగ అని అభివర్ణిం చారు. పండుగలు, ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలు, కళలు... జాతిని సజీవంగా నిలుపుతాయని తెలిపారు. వ్యవసాయ సంవత్సరంగా పరిగణించే ఈ ఉగాది రైతులకు, ప్రజలకు అన్ని రంగాల్లో శుభాలను చేకూర్చాలి అని మంత్రి ఆకాంక్షించారు. మిగతా2లో






## దాతల సహాయం కోసం వేడుకుంటున్న ఓ కన్నపేగు

**జన్యుపరమైన వ్యాధితో అపన్న హస్తం కోసం ఎదురుచూపు**



# అభాగ్యులకు ఆసరా ఎప్పుడు ?

## పింఛన్ దారులను ఉరడిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం..

## గత ప్రభుత్వంలోనే ఆగిపోయిన కొత్త పింఛన్లు..

## వృద్ధులు,దివ్యాంగులు, వితంతు,ఒంటరి మహిళలకు ఆసరా లేక అగచాట్లు..

గద్వాల ప్రతినిధి, మార్చి 18 (జనం సాక్షి) ఉమ్మడి పాలమూరు ఐదు జిల్లాల్లో నాలుగు లక్షల 12 వేల మంది ప్రస్తుతం చేయూత పథకం కింద పింఛన్లు పొందుతున్నారు వీరికి ప్రతినెల రూ.101.98 కోట్లు అత్యధికంగా చేయుత పింఛన్లు పొందుతున్న వారిలో వితంతులే ఎక్కువగా, ఆ తర్వాత వయోవృద్ధులు ఉన్నారు. ఎనకటికి ఒకసారి చేయుత పథకం కింద దరఖాస్తులు తీసుకోగా 34 వేల పైచిలుకు మంది ఉమ్మడి



పాలమూరులో తేలారు. ఇప్పుడు మళ్లీ దరఖాస్తులకు ఆహ్వానిస్తే మొత్తం 45 వేల మంది అర్హులు ఉన్నట్లు సమాచారం. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రధాన హామీల్లో పింఛన్ల పెంపు కూడా ఒకటి నేటికీ పెంచలేదు. పింఛన్లు పెంపులకు లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు కావస్తుంది. సామాన్య ప్రజలు అత్యంత కీలకంగా భావించే పింఛన్లు పెంచకపోతే ఇబ్బంది కి గురికావాల్సి వస్తుంది. గతంలో ఆసరా పింఛన్ల పేరుతో ఇవ్వగా ప్రస్తుత ప్రభుత్వం ఆ పేరును చేయూతగా మార్చింది అయితే దివ్యాంగులకు మాత్రం గత బిఆర్ఎస్ ప్రభుత్వం తన ప్రభుత్వంలో చివరికి రూ.4016 రూపాయలకు పెంచింది. దాన్ని భూ 6 వేలకు మిగతా పింఛన్లు రూ.4 వేలకు పెంచుతామన్న హామీని నెరవేర్చడం లేదు అని ఆసరాకు అర్హులైన వారు ఆవేదన చెందుతున్నారు.

**కొత్త పింఛన్ల ఊసే లేదు..**

కొత్త పింఛన్ల పెంపు అనేది మరో ప్రధాన సమస్య గత ప్రభుత్వం నుంచే కొత్త పింఛలను ఇవ్వడం లేదు 58 ఏళ్ళు పూర్తయిన వారికి పింఛన్లు ఇస్తామని గత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు హామీ ఇచ్చింది,ఆ తర్వాత ఆ హామీ అమలు కాకపోగా, ఆసరాకు అర్హులైన వారికి పింఛన్ల మంజూరు ఆగిపోయింది. అధికారంలో కూర్చున్న కాంగ్రెస్ పార్టీ కొత్త పింఛన్లు మంజూరు చేస్తుందని కొండంత ఆశతో ఆసరవాహులు ఎదురుచూస్తున్నారు. వృద్ధులు వితంతువులు దివ్యాంగులు పింఛన్లు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు.

**పాత పింఛన్ల పెంపుకు.. నూతన పింఛన్ల మంజూరుకు ఎదురుచూపులు..**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్ళు కావస్తున్న ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రధాన హామీల్లో పింఛన్ల పెంపు కూడా ప్రధాన మైంది. కానీ ఇప్పటివరకు అమలు చేయలేదు ఇటీవల దశలవారీగా పింఛన్లు పెంచే దిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు దానిపై కూడా అధికారిక ప్రకటన చేయలేదు ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ఈ బడ్జెట్ లోనైనా పింఛన్లు వస్తాయని ఆశిస్తున్నారు అర్హులు. నిన్న నిన్న జరిగిన స్థానిక సంస్థ లు ఎన్నికల్లో ప్రజాప్రతినిధులకు ప్రధానంగా పింఛన్ల వినతులే ఎక్కువగా వచ్చాయని ప్రజాప్రతినిధులు అంటున్నారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు వరుసగా పరీక్షలు ఆ వెంటనే మరో స్థానిక సంస్థల కు ప్రభుత్వం వెళ్లే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ఈలోగా పింఛన్లపై ఒక మంచి నిర్ణయం తీసుకోవాలని ప్రజా ప్రతినిధులు సీఎం దృష్టికి తీసుకెళ్లనున్నారు.

**మంజూరైతే మరో రూ.95 కోట్లు అదనబారం..**

పింఛన్లు కొత్తవారికి కూడా ఇస్తే వితంతువులు వృద్ధులు, బీడీ, చేనేత, కల్లుగీత కార్మికులు, ఫైలేరియా, డయాలిసిస్, హెచ్ఐవి బాధితులకు రూ. 2016 నుంచి రూ.4016కు పెరుగుతుంది, దివ్యాంగులకు ప్రస్తుత ఇస్తున్న రూ. 4016 నుంచి 6 వేలకు పెరుగుతుంది. దశలవారీగా పెంచినప్పటికీ భారం అధికంగానే ఉంటుంది ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్లను పెంచడంతోపాటు కొత్త పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ వ్యక్తం అవుతుంది. గత 20 22 సంవత్సరం నుంచి ఎలాంటి పింఛన్లు ప్రభుత్వం మంజూరు చేయలేదు ప్రస్తుత ప్రభుత్వం పింఛన్లపై త్వరలోనే మార్గదర్శకాలు జారీ చేయనున్నట్లు డిపిఎం అరుణమ్మ తెలిపారు.

# 19వ వార్డులో మంచినీటి ఎద్దడిని తీర్చండి

కమిషనర్‌కి వినతి పత్రం ఇచ్చిన కౌన్సిలర్ మురళి సాగర్



వనపర్తి బ్యూరో మర్చ్ 18 జనంసాక్షి : వనపర్తి పట్టణశీ 19వార్డులో, గత వారం రోజులుగా, తీవ్ర మంచినీటి ఎద్దడి నెలకొన్నదని,అధికారులను సంప్రదిస్తే కరెంట్ సమస్య,,లీకేజీల సమస్య,వల్ల ఆలస్యం జరుగుతుందని చెబుతున్నారని, వెంటనే అధికారులకు ఆదేశాలు ఇచ్చి మంచినీరు సక్రమంగా అందించాలని 19వార్డు కౌన్సిలర్ మురళీ సాగర్ కమిషనర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది,రంజాన్ పండుగలు ఒకేసారి రావడం జరుగుతుందని, ఇటువంటి సమయములో వార్డు ప్రజలకు, మంచి నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని, డిమాండ్ చేశారు.

## పాడి రైతుల సంక్షేమానికి కృషి

నెల రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రచార వాహనాన్ని ప్రారంభించినట్లు ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శివానంద స్వామి,ఏడీలు యు.ఆర్. రమేష్, వెంకట నారాయణ, ఆయా మండలాల వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

సమృద్ధిగా పంటలు పండి, ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని అభిలాషించారు. ప్రకృ తితో మమేకమై, వ్యవసాయ ఉత్పత్తి సంబంధాల్లో పరస్పర సహకారం ప్రేమాభిమానాలతో పాల్గొనే సబ్బండ వర్ణాలకు, ఉగాది గొప్ప పండగ అన్నారు. ప్రజల శ్రామిక సాంస్కృతిక జీవనంలో.. ఆది పండుగగా ఉగాదికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. రైతన్నల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధితో అనుబంధ రంగాలు, వృత్తులు బలపడి రాష్ట్రంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరి పుష్టమైందని తెలిపారు. జీవితం కష్టసుఖాల సమ్మేళనం, ఉగాది పచ్చడిలోని షడ్రుచుల మాదిరిగానే జీవితంలో ఎదురయ్యే కష్టసుఖాలను సమానంగా స్వీకరిస్తూ ముందుకు సాగాలన్నారు. శ్రీ పరాభవ నామ సంవత్సరం లో తెలంగాణతో పాటు, దేశం మరింత అభివృద్ధి సాధించాలి అని ఆకాంక్షించారు.

## మక్తల్ నియోజక వర్గం గ్రాముల రోడ్లకు మహర్దశ

**రూ.కోటి 55 లక్షల నిధులు మంజూరు చేసిన ఎంపీ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి**

నారాయణపేట జిల్లా బ్యూరో మార్చి18(జనం.సాక్షి): మక్తల్ నియోజకవర్గం లోని నర్వ,ఉట్కూర్, మక్తల్, మాగనూర్, కృష్ణా మండలాలకు ఉపాధి హామీ పథకం ద్వారా సీసీ రోడ్లు వేయడానికి అడిగిన వెంటనే కోటి 55 లక్షల నిధులను పాలమూరు ఎంపీ డి



కే అరుణ మంజూ రు చేయించారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఎంపీ డికే అరుణను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పనులను వీలైనంత త్వరలో పూర్తి చేయించా లని, పూర్తయిన సీసీ రోడ్లకు వెంటనే నిధులు విడుదల చేయాలనీ సంబం ధిత అధికారులకు ఆదేశాలిచ్చారని తెలిపారు. సర్పంచ్ ఎన్నికలలో భాగంగా ఇచ్చిన మాటను నిలబెట్టుకుని మక్తల్ నియోజకవర్గంలోని ఏడు మండలాలకు కలిపి సీసీ రోడ్లు వేయడానికి రెండు కోట్ల రూపాయలకు పైగా విడుదల చేసిన అరుణమ్మకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రైతులు గ్యాస్ పైప్‌లైన్ లీకేజీ కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి



జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్యఅతిథిగా హాజర య్యారు. తమిళనాడులోని హసన్ నుండి 650 కిలోమీటర్ల లో చర్లపల్లికి వెళు తున్న హిందూస్తాన్ పెట్రోలియం కంపెనీ లిమిటెడ్ (హెచ్. పి సి ఎల్) గ్యాస్ పైప్ లైన్ వనపర్తి జిల్లాలోని పెబ్బేరు, వనపర్తి, ఘనపూర్ గుండా హైదరాబాద్ లోని చర్లపల్లికి చేరుకొని అక్కడి నుండి సిలిండర్లు నింపి గృహావసరాలకు పంపిణీ అవుతుంది.ఈ పైప్ లైన్ వెళుతున్న గ్రామ పరిధిలో ఎక్కడైనా పొరపాటున గ్యాస్ పైప్ లైన్ లీకేజీ అయితే భారీ నష్టం జరగకుండా ఏ విధంగా నివారించాలి అనే విషయాల పై హెచ్.పి.సి.ఎల్ కంపెనీ వారు మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌పీసీఎల్‌కు చెందిన అన్ని స్పందన బృందాలు రెస్పాన్స్ టీమ్స్ పాల్గొని పైప్ లైన్ లీకేజీలు ఏర్పడినప్పుడు అత్యవసర పరిస్థితుల్లో చేపట్టాల్సిన చర్యలను కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శించాయి. ఎల్‌పీజీ పైప్‌లైన్ లీకేజీ జరిగిన సం దర్భంలో అమలు చేసే ఎమర్జెన్సీ విధానాన్ని స్పష్టంగా వివరించారు. భద్రతా చర్యలు, పైప్‌లైన్ లీకేజీ నివారణ క్యూరింగ్ ప్రక్రియలను సమగ్రంగా చూపించడం, హెచ్ పి సీఎల్ కు చెందిన ఉన్నతాధికారులు డీజీఎం అనూజ్ బరోనియా, ఆపరేషన్స్ మేనేజర్ శశిధర్ రెడ్డి వివరించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్‌పీజీ గ్యాస్ పైప్‌లైన్ చుట్టూ 18 మీటర్ల పరిధిలో ఎటువంటి తవ్వకాల పనులు చేయరాదని రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని సూచించారు.రైతులు తమ పొలాల వెంబడి పోతున్న గ్యాస్ పైప్ లైన్ లీకేజీ కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్యాస్ పైప్ లైన్ తమ పొలాల్లో ఎక్కడి నుండి వెళు తుందో గ్రామస్తులు, రైతులకు అవగాహన ఉండాలని సూచించారు. పైప్ లైన్ కేవలం 1.5 మీటర్ల లోతులో ఉంటుంది కాబట్టి పైప్ లైన్ కు ఎడమ వైపున 6 మీటర్లు,





కుడివైపున 12 మీటర్లు మొత్తం 18 మీటర్ల పరిధిలో ఎలాంటి తవ్వకాలు జరపవద్దని సూచించారు. పొరపాటున ఏదైనా గ్యాస్ లీకేజ్ గుర్తిస్తే సమీపంలోని సైన్ బోర్డు పై రాసి పెట్టిన నెంబరు కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. జిల్లాలో పైప్‌లైన్ వెళ్లే ప్రాంతాల సమీపంలోని రైతుల వివరాలను సేకరించి, ప్రభుత్వ తరఫున ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. రైతులు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించి ప్రమాదాలను నివారించేందుకు సహకరించాలని కోరారు. ఎల్పిజి గ్యాస్ పైప్ లైన్ లీకేజీ ప్రమాదాల నివారణకు హెచ్పీ సీఎల్ నిర్వహించిన మాక్ డ్రిల్ అవగాహన కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని తెలిపారు.ఈ సందర్భంగా మాక్ డ్రిల్ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ కు హెచ్పీసీఎల్ అధికారులు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్,డి సి ఎస్ ఓ కాశీ విశ్వనాథ్, డి ఎం హెచ్ ఓ సాయినాథ్ రెడ్డి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, సంబంధిత శాఖల అధికారులు, హెచ్‌పీసీఎల్ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# టెన్త్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



గద్వాల నడిగడ్డ,మార్చి 18 (జనం సాక్షి) జిల్లాలో పదవ తరగతి పరీక్షలను పొరపాట్లకు తావు లేకుండా పకడ్బం దీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల,ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాల పరీక్షా కేంద్రాల్లో పదవ తరగతి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షల నిర్వహణ విధానం, విద్యార్థుల హాజరు వివరాలను అధికారుల నుండి తెలుసుకున్నారు. ప్రశ్నపత్రాల రికార్డులను పరిశీలించడంతో పాటు,పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిభిరం,మౌలిక వసతుల ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో ఎలక్ట్రానిక్ పరికరాలు,సెల్‌ఫోన్లను అనుమతించరాదని అన్నారు. ఎలాంటి మాల్‌ప్రాక్టీస్‌కి అవకాశం లేకుండా పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించా లని అధికారులకు సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో క్లాక్ రూమ్ తప్పని సరిగా ఉండాలన్నారు. ప్రశ్నాపత్రాలను పోలీస్ ఎస్కార్ట్‌తోనే కేంద్రా లకు తరలించి పరీక్ష అనంతరం పోస్టాఫీసులో డిపాజిట్ చేయాలన్నారు. విద్యార్థులకు తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. వేసవి ఎండల దృష్ట్యా విద్యార్థులు ఏదైనా అస్వస్థతకు గురైతే,వెంటనే వైద్య సేవలు అందించేందుకు ఓఆర్ఎస్,అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో చీఫ్ సూపరిండెంట్ ఉషారాణి, శివ శంకర్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# కట్టుదిట్టమైన పోలీసు భద్రత మధ్య పదవ తరగతి పరీక్షలు

### - జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు

గద్వాల నడిగడ్డ,మార్చి 18 (జనం సాక్షి);
పదవ తరగతి వార్షిక పరీక్షలు జరుగుతున్న సందర్భంగా జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని సరస్వతి టాలెంట్ హైస్కూల్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాసరావు స్వయంగా సందర్శించి,అక్కడి ఏర్పాట్లు, భద్రతా చర్యలను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తును ఎస్పీ తనిఖీ చేసి, పరీక్షలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో, ఎటువంటి అంతరాయం లేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని విధాల చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 163 బి ఎన్ ఎస్ సెక్షన్ కచ్చితంగా అమల్లో ఉండేలా చూడాలని, అనవసరంగా గుమిగూడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల భద్రతకు ఎటువంటి విఘాతం కలగకుండా, ప్రతి కేంద్రం వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అలాగే పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, ట్రాఫిక్ నియంత్రణతో పాటు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని పోలీసు సిబ్బందికి సూచించారు. విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసి, ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. గద్వాల సర్కిల్ ఆఫీసర్ టంగుటూరి శ్రీను, గద్వాల పట్టణ ఎస్సై -2 సతీష్ కుమార్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.



## అన్ని మతాల సంప్రదాయాలను గౌరవించాలి

### శ్రీ వెంకట బలరామయ్య పాఠశాలలో ఉగాది వేడుకలు
### పాఠశాల కరస్పాండెంట్ సామల బాలరాజు

ఉర్కొండ మార్చి 18, (జనం సాక్షి) : ఊర్కొండ మండల కేంద్రంలోని స్థానిక శ్రీ వేంకట బాల్ రామయ్య పాఠశాలలో పరాభవ నామ ఉగాది తెలుగు సంవత్సర వేడుకలు జరిపారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులను ధరించి మతాలకు అతీతంగా పూజ కార్యక్రమంలో పాల్గొ న్నారు. ఉపాధ్యాయులందరు పిండి వంటలతో ,ఉగాది పచ్చడిని విద్యార్థులందరికీ పంచారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ సామల తిరుపతయ్య మాట్లాడుతూ తెలుగు సంప్రదాయం వెనుక శాస్త్రీయత ఉందని విద్యార్థులు తప్పక పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బాల్ రాజు మాట్లాడుతూ అన్ని మతాలను సంప్రదాయానుసారంగా భారతీయులు నడుచుకోవాలని ,గౌరవించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జార్జ్ జోసెఫ్ ,వైస్ ప్రిన్సిపాల్ రామ్ పెరు మాండ్ల, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## పద్మా నాపల్లిలో స్వయం పరిపాలన దినోత్సవం



లింగాల,మార్చ్ 18 (జనం సాక్షి)
లింగాల మండల పరిధిలోని పద్మా నాపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించేలా ప్రత్యేకంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా, అధికారులుగా బాధ్యతలు చేపట్టి పాఠశాల నిర్వహణలో పాల్గొన్నారు. తేజస్విని డీఈవోగా, శ్రావణి హెడ్‌మాస్టర్‌గా వ్యవహరించగా, దివ్య, నందిని, సాయి తేజ ఉపాధ్యాయులుగా మారి తరగతి గదుల్లో పాఠ్యాంశాలను బోధించారు. వారు నిజమైన ఉపాధ్యాయుల మాదిరిగానే పాఠాలు చెప్పడం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు బాధ్యత, క్రమశిక్షణ, నాయకత్వ నైపుణ్యాలను నేర్చుకునే అవకాశం పొందారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బిందు, గ్రామ సర్పంచ్ శంకర్, అంగన్వాడీ టీచర్ రాధ, పాఠశాల సిబ్బంది రవి, అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా అరవింద్ స్వామి ఎంపిక పట్ల హర్షం




వనపర్తి బ్యూరో మార్చ్18 జనంసాక్షి
జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా జిల్లాకు చెందిన అరవింద్ స్వామి ఎంపిక కావడం పట్ల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వారాల రఘు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ యువ నాయకుడు అరవింద్ స్వామిపై నమ్మకం ఉంచి రాష్ట్ర స్థాయి కీలక బాధ్యతలు అప్పగించినందుకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్యకి, యువ నాయకుడు అరుణ్ బాబుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ వర్గాల హక్కుల పరిరక్షణ, సంక్షేమ పథకాల సాధన, సామాజిక న్యాయం కోసం సంఘం మరింత చురుకుగా పనిచేస్తుందని పేర్కొన్నారు. జిల్లాలో కూడా సంఘాన్ని బలోపేతం చేసి, ప్రజా సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. అరవింద్ స్వామి నాయకత్వంలో బీసీ సంక్షేమ సంఘం మరింత బలపడుతూ, ప్రజల్లో విశ్వాసం పొందుతుందనే ఆశాభావాన్ని వారాల రఘు వ్యక్తం చేశారు.

# ప్రశాంత వాతావరణంలో పండుగలను జరుపుకోవాలి

### అల్లాదుర్గం సీఐ రేణుక రెడ్డి

పెద్ద శంకరంపేట: మార్చ్ 18 (జనం సాక్షి)
ప్రజలు పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలని అల్లాదుర్గం సీఐ.రేణుకారెడ్డి అన్నారు. బుధవారం పేట పోలీస్ స్టేషన్ లోమైనార్టీలకు రంజాన్ పండుగ సందర్భంగా పలు సూచనలు చేశారు. ఉగాది, శ్రీరామనవమి, రంజాన్ పండుగల సందర్భంగా కులమతాలకు అతీతంగా సోదరభావంతో పండుగలను జరుపుకోవాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించవద్దని సీఐ సూచించారు. పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ.ప్రవీణ్డి, ఏఎస్ఐ.చంద్రమోహన్ తదితరులున్నారు.



## పిడుగు పాటుకు చెట్టు ద్వంసం

అల్లాదుర్గం మార్చి 18 (జనంసాక్షి) : అల్లాదుర్గం మండలంలోని ఆయా గ్రామాలలో మంగళవారం సాయంత్రం వడగళ్ల వర్షం కురిసింది. మం గళవారం ఉరుములు, మెరుపులతో కురిసిన వర్షానికి మండలంలోని బహి రన్ దిబ్బ గ్రామానికి ఎం ,నాగరాజుకు చెందిన చేను వద్ధ వేపచెట్టుపై పిడుగు పడడంతో చెట్టులో పగుళ్లు ఏర్పడ్డాయి. చెట్టుపై పిడుగు పడడంతో చెట్టులో చీలిక వచ్చి చెట్టు ద్వంసమైనట్లు సర్పంచ్ వీరప్ప ,గ్రామస్థులు తెలిపారు.

## పరీక్ష కేంద్రంల వద్ద అప్రమత్తంగా ఉండాలి

– టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు

నారాయణపేట మార్చి 18(జనం సాక్షి): పది తరగతి పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు అప్రమత్తంగా ఉండాలని నారాయణపేట టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు పదవ తరగతి పరీక్షల సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రం లోని పరీక్ష కేంద్రాలను టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద విధులు నిర్వ హిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఎస్సై మాట్లాడుతూ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా నిర్వహించేందుకు పోలీసులు పూర్తి స్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అక్రమాలు, మాల్ ప్రాక్టీస్‌కు అవకాశం ఇవ్వబో మని స్పష్టం చేస్తూ, అనుమా నాస్పద వ్యక్తులు కనబడితే వెంటనే పోలీసు లకు సమాచారం అందించాలని తెలిపారు.





## ప్రధాని ఖేల్ సంసద్ క్రీడలను విజయవంతం చేయాలి

– బిజెవిఎం అద్యక్షుడు మణిశంకర్

నారాయణపేట మార్చి18 (జనం సాక్షి):
భారతదేశపు అతిపెద్ద క్రీడా వేదిక "ప్రధానమంత్రి ఖేల్ సంసద్ మహోత్సవ్ "వచ్చేనెల ఏప్రిల్ 9 నుండి 24 తేదీ వరకు క్రికెట్, కబడ్డీ, ఖోఖో, వాలీ బాల్, వార్డువైజు టోర్నమెంట్లు నిర్వహించ బడతాయనీ నారాయణపేట పట్టణ బి జె వై ఎం అద్యక్షు డు మణిశంకర్ తెలిపారు. బుధవారం ఆయన పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్, కౌన్సిలర్ కమలాపూర్ ప్రభా కర్ తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశమంతటా గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న యువకులు ఆసక్తిగల క్రీడల్లో నైపుణ్యత గల మట్టిలో మాణిక్యాలను వెతికి తీయాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభు త్వం చొరవతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఎంపీ డీకే అరుణమ్మ ఈ కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందన్నారు. దేశమంతా నిర్వహింపబడే ఈ క్రీడల ద్వారా మంచి ప్రదర్శనను కనబరిచే క్రీడాకారులను ఎంపిక చేసి వారిని జిల్లా,రాష్ట్ర స్థాయి పోటీలకు పంపి రాబోవు 15 సంవత్సరాల కాలంలో ఒలంపిక్స్ లాంటి ప్రపంచ స్థాయి క్రీడాకారులను మన దేశం తరపున ఆడించి తదితర క్రీడాల్లో భారత్ సత్తా చాటాల నేదే ఈ కార్యక్రమ ఉద్దేశం అన్నారు. నారాయణపేట పట్టణంలో తదితర క్రీడల్లో ఆసక్తిగల యువకులు క్రీడాకారులు ఈనెల 24వ తేదీ వరకు ఇట్టి కార్యక్రమ సంబంధిత క్యూఆర్ కోడ్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకొని క్రీడల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆకట్టుకున్న ఆహార ఉత్సవం

### రుచులను ఆస్వాదించిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్

మఖ్తల్, మార్చి 18 (జనంసాక్షి)
మక్తల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆహార ఉత్సవం ఆకట్టుకుందని మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ అన్నారు. బుధవారం డిగ్రీ కళాశాలలో ఆహార ఉత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ వాకిటి మానస హన్మంతు, వైస్ చైర్మన్ శైవిరెడ్డి హాజరారయ్యారు. కళాశాల విద్యార్థినులు వివిధ రకాల వంటకాలను తయారు చేసి ఆహార ఉత్సవంలో ప్రదర్శించారు.




విద్యార్థినులు తయారు చేసిన వంటకాలను రుచిచూసి విద్యార్థులను అభినందించారు. వంటకాల తయారు చేయడంలో ఉపయోగించిన పదార్థాలను అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ చదువుతో పాటు అన్ని రంగాలలో రాణించాలన్నారు. సంస్కృతి సంప్రదాయాలో ఆహార వంటకాలు ఒక భాగమని సూచించారు. ఆరోగ్యపరమైన వంటకాలను ఆస్వాదించడం ముందు తరాలకు ఇది మార్గదర్శకమని అన్నారు. ఈ ఆహార ఉత్సవంలో చక్కటి రుచులతో ప్రథమ స్థానంలో టి నర్సిములు, ద్వితీయ స్థానంలో పి. రేణుక, తృతీయ స్థానంలో పి మౌనిక నిలిచారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఈ నారాయణ గౌడ్ విద్యార్థినిలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు హరిశ్చంద్ర, తిరుపతి, జహంగీర్, రమేష్, నర్సోజి, బాలరాజ్, మహేష్, రాజేశ్వరి, సులోచన, నాగేంద్రమ్మ, దివ్య, నాగమణి, ప్రదీప్ కుమార్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్యాస్ వినియోగదారులు నిబంధనలు పాటించాలి

– జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




గద్వాల నడిగడ్డ,మార్చి 18 (జనం సాక్షి)
గృహ అవసరాలకు గ్యాస్ సిలిండర్లను బుక్ చేసుకునే వినియోగదారులు ప్రభుత్వ నిబంధనలను పాటించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గ్యాస్ సిలిండర్ల కొరత, బ్లాక్ మార్కెట్లో అమ్మకాలు అంటూ కొన్ని మీడియాల్లో వస్తున్న వార్తల నేపథ్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గద్వాల పట్టణంలోని రాఘవేంద్ర, ధనుష్ హెచ్.పీ గ్యాస్ డిస్ట్రిబ్యూటరీ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్యాస్ సిలిండర్ల సరఫరా పై అక్కడి యాజమాన్యంతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ బుకింగ్, సరఫరా ప్రక్రియలో ప్రజలు అవగాహనతో వ్యవహరించాలని సూచించారు. గ్యాస్ బుకింగ్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నిబంధనల ప్రకారం ప్రతి సిలిండర్ బుకింగ్‌కు మధ్య 45 రోజుల గ్యాప్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ఈ గడువు పూర్తికాకముందు మళ్లీ బుకింగ్ చేయడానికి ప్రయత్నిస్తే ఓటిపి నంబర్ రాదని, కాబట్టి ప్రజలు అనవసరంగా గ్యాస్ ఏజెన్సీ కేంద్రాల వద్దకు రావద్దని సూచించారు. వినియోగదారులు అపోహలను వీడి అనవసరంగా భయపడకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్దేశిత సమయంలోనే గ్యాస్ సిలిండర్ ల కోసం బుకింగ్ చేసుకోవాలని కలెక్టర్ కోరారు.
గ్యాస్ సిలిండర్ల బుకింగ్ విషయంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు గ్యాస్ డిస్ట్రిబ్యూటరీ కేంద్రాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, ప్రజలు ఎక్కువగా రాకపోకలు సాగించే ప్రదేశాల్లో సమగ్ర వివరాలతో కూడిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా వినియోగదారులకు ప్రతి రోజు గ్యాస్ సిలిండర్ల సరఫరా, బుకింగ్స్, ఫిర్యాదులపై నివేదికలు సమర్పించాలని, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ నది అగ్రహారం వద్ద ఉన్న ధనుష్ గ్యాస్ డిస్ట్రిబ్యూటరీ గోదామును సందర్శించారు. కేజీబీవీలు, గురుకులాలు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండేందుకు సిలిండర్ల కొరత లేకుండా సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట పౌర సరఫరాల శాఖ జిల్లా అధికారి స్వామి కుమార్, ఆయా గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులు, తదితరులున్నారు.

## పాడుబడ్డన ఇండ్లను కూల్చివేయండి..



ఇంట్లోకి విషపురుగులు వస్తున్నాయి మమ్మల్ని రక్షించండి..అంటూగ్రామస్తుల ఆవేదన

గాధిర్యాల్ సర్పంచ్ మాణిక్యమ్మకు వినతిపత్రం

మహమ్మదాబాద్,మార్చి18 జనంసాక్షి :
పాడుబడ్డ ఇండ్లను వెంబడి కూల్చివేయాలని సర్పంచ్,మాణిక్యమ్మకు కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం మహ్మదాబాద్ మండలంలోని గాధిర్యాల్ గ్రామంలో పాడు పడిన ఇండ్లను వెంబడే కూల్చివేయగాని బుధవారం నాడు గ్రామ సర్పంచ్,టి మాణిక్యమ్మకు కొత్తపేట శ్రీనివాసులు,ఇందిరమ్మ కమిటీ సభ్యుడు కేశవులు గ్రామస్తులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ..గాధిర్యాల్ గ్రామంలో ఎక్కడైనా పాతబడిన ఇండ్ల ఉంటే వాటిని వెంబడే కూల్చివేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.పాడుబడ్డ ఇంట్లో నుండి చుట్టుపక్కల ఉన్న ఇంట్లోకి విష పురుగులు వస్తున్నాయి.ఇంట్లో చిన్న పిల్లలు మహిళలు ఉంటారు. ఇంట్లోకి విష పురుగులువచ్చి ఎక్కడ వారిని ప్రమాదానికి గురిచేస్తాయో అనే భయంతోనే ఇంట్లోనే ఉంటున్నాం.బీసీ కాలనీలో 9వ వార్డులా డ్రైనేజ్ సీసీ రోడ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం.డ్రైనేజీలు లేక దోమకాటుతో డెంగులాంటి వ్యాధితో బాధపడుతున్నాం.గ్రామ సర్పంచి,చొరవ తీసుకొని గ్రామంలో ఎక్కడైనా ప్రమాదానికి గురిచేసే పాడుపడిన ఇండ్లను వెంబడే కూల్చివేయాలని,తెలిపారు.ఈ కాలినికి సిసిరోడ్,డ్రైనేజీలను,ఏర్పాటుచేయాలని,సర్పంచ్ మాణిక్యమ,ను వారు కోరారు.గతంలో పాతబడిన ఇంట్లో విష పురుగులు ఇంట్లో కొచ్చాయి.వాటిని చూసి ఇంట్లో ఉన్న చిన్నపిల్లలు మహిళలు భయప్రాంతులకు గురవుతున్నారు.పాడుబడ్డ ఇంట్లోనుంచి మాకు రక్షణకల్పించాలంటూ..గ్రామ సర్పంచ్ మాణిక్యమ్మకు వినీతిపత్రం అందజేశారు.

### యజమానిలతో..చర్చించి చర్యలు తీసుకుంటాం..

గతంలో పాతబడిన ఇంటియజమానులకు కూల్చాలంటూ..సమాచారం తెలపడం జరిగింది.గ్రామంలో ఎస్సీ కాలనీ,బీసీ కాలనీ,నుంచి పాతబడిన ఇండ్లను కూల్చివేయాలంటూ ఇద్దరూ వ్యక్తులు వినతిపత్రం అందజేశారు.ఇంటి యజమాని స్పందించి.ఎలాంటి నిర్ణయం తీసుకోలేకపోయారు.



ఇప్పుడు మా దృష్టికి తీసుకొచ్చారు.మేము గ్రామ పెద్దలతో చర్చించి,ప్రమాదంగా మారిన ఇండ్లనుకూల్చేవిధంగా చర్యలు తీసుకుంటాం. 9వ వార్డు కాలనీకి సీసీరోడ్డు,డ్రైనేజీలు,ఏర్పాటుచేసాం.

– గాధిర్యాల్ గ్రామ సర్పంచ్,టి మణికమ్మ.

## పి ఎం. సంసాద్ ఖేల్ మహోత్సవాన్ని విజయవంతం చేయండి

### బీజేపీ రాష్ట్ర నాయకులు బి కొండయ్య



కృష్ణ, మార్చి 18 (జనం సాక్షి):
గ్రామీణ స్థాయి యువకులకు మానసిక ఉల్లాసన్ని, క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసే లక్షంతో దేశం మొత్తం పైన అన్ని మండల కేంద్రాల్లో క్రికెట్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ నిర్వహించడానికి దేశ ప్రధాని నరేంద్రమోడీ సంసాద్ ఖేల్ ప్రోగ్రాంను తీసుకోవడం జరిగిందని కొండయ్య తెలిపారు.ఈ ఉత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. క్రిష్ణ మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప అధ్యక్ష తన నిర్వహించిన విలేకరుల సమావేశంలో కొండయ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ నెల 9 నుండి ప్రారంభం అయ్యే ఈ కార్యక్రమం 24 వరకు క్రీడా కారులు క్యూ ఆర్ కోడ్ ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలని ఏప్రిల్ 9 నుండి 24 వరకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతిలు ఇవ్వడం జరుగుతుంది అన్నారు. క్రీడా నైపుణ్యం ప్రదర్శించిన వారిని తాలూకా జిల్లా స్థాయికి పంపడం జరుగు తుంది. అన్నారు. ఈ ప్రోగ్రాం సమన్వంచేయడానికి,, కబడ్డీ ఆట గాను జెగ్గిలి ఉసెనప్ప గుడెబల్లూరు ,క్రికెట్ ఆటకు సచిన్ బట్ క్రిష్ణ, ఖోఖో ఆటకు, జి శ్రీనివాస్లు ఖాన్ దొడ్డి , వాలిబాల్ ఆటకు దండు రాఘవేంద్ర ముడుమాల్ క్రిష్ణ మండల పరిధిలోని గ్రామాల క్రీడా కారులు సంప్రదించాలని సూచించారు.

# ఆహ్లాదభరితంగా లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ పర్యటన




నాగర్ కర్నూల్, మార్చి 18 (జనంసాక్షి) 320ఏ జిల్లాలోని ముఖ్యమైన క్లబ్ లలో ఒకటి, మల్టీపుల్ హంగర్ చైర్మన్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ రాధాకృష్ణ హోమ్ క్లబ్, 35 సంవత్సరాల చరిత్ర కలిగిన నాగర్ కర్నూల్ క్లబ్ ని లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్. మహేంద్ర కుమార్ రెడ్డి ఆఫీసియల్ విజిట్ లో భాగంగా మంగళవారం సాయంత్రం సందర్శించారు. మొదటగా పట్టణానికి అవుట్ స్కర్ట్స్ లో ఉన్న జ్ఞానేశ్వరా అరక్షిత బాలికల ఆశ్రమం దగ్గర గవర్నర్ ను క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆహ్వానం పలికారు. అనంతరం ఆశ్రమం లో నాగర్ కర్నూల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బహుకరించిన వాటర్ ప్యూరిఫైర్ ప్లాంట్ ని డాక్టర్ మహేంద్ర కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఆశ్రమం మెయిన్ రోడ్ లో ఉన్నందున కేవలం అందులో ఉన్న వారికే కాకుండా బాటసారులకు, కాలి నడకన వెళ్లే శివ స్వాములకు కూడా ఈ నీటి ప్లాంట్ ఉపయోగపడుతుందని, ఈ పురిఫైర్ ని గత సంవత్సరం గవర్నర్ కోటేశ్వరరావు క్లబ్ కి అందించారని మాజీ గవర్నర్ రాధాకృష్ణ గవర్నర్ కి తెలిపారు. అనంతరం తన ఆఫీసియల్ విజిట్ లో భాగంగా హోటల్ హిమాలయ లో బోర్డు ఆఫ్ డైరెక్టర్ లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తరువాత క్లబ్ జనరల్ బాడీ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగిస్అనంతరం క్లబ్ జనరల్ బాడీ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగిస్తూ గ్రామీణ ప్రాంతాలలో అనేక రకాల సేవలకు అవకాశం ఉంటుందని, క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయం అని, సేవలు ఇలాగే కొనసాగించాలని కోరారు. నాగర్ కర్నూల్ క్లబ్ తమ క్రమశిక్షణ తో డిస్ట్రిక్ట్ లో ఒక ప్రత్యేకత పొందిందని, సేవకార్యక్రమాలు క్రమం తప్పకుండా చేయడం తో పాటు అడ్మినిస్ట్రేషన్ విభాగం లో సకాలంలో ఇంటర్నేషనల్ మరియు డిస్ట్రిక్ట్ డ్యూస్ చెల్లించడం, డిస్ట్రిక్ట్ నుండి వచ్చిన ఆదేశాలు సక్రమంగా అమలుచేయడం, సభ్యత్వం పెంపొదించడం ద్వారా క్లబ్ ఖ్యాతిని మరింత పెంచారని క్లబ్ సభ్యులని అభినందించారు. ఈ సందర్బంగా ముఖ్య అతిధి గవర్నర్ చేతుల మీదుగా పదమూడు వేల విలువ కలిగిన సౌండ్ సిస్టమ్ ను దేవల్ తిరుమలాపూర్ పాఠశాలకు అందజెశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీమతి విజయ లక్ష్మి, ఉపాధ్యాయులు మహంకాళి ప్రకాష్, ఇటీవల అదే పాఠశాలలో పదవీ విరమణ చేసిన సీనియర్ సభ్యులు దర్శి రాజయ్య పాల్గొన్నారు. అదేవిధంగా సభ్యుల సహకారం తో సిరసవాడ పాఠశాల విద్యార్థుల కోసం తెప్పించిన పదహారు వేల విలువ కలిగిన 35 స్పోర్ట్స్ డ్రెస్స్ లను గవర్నర్ ముందు ఉంచారు. త్వరలో సిరసవాడ పాఠశాలకి వెళ్లి అవి పంపిణీ చేస్తామని అధ్యక్షులు నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంలో క్లబ్ అధ్యక్షులు స్వంత గ్రామము అయిన కారుకొండ ప్రైమరీ పాఠశాలకు కూడా పదమూడు వేల విలువయిన సౌండ్ సిస్టమ్ ను పాఠశాల కు వెళ్లి ఇవ్వ నున్నట్లు గవర్నర్ కి తెలిపారు. ఈ సేవకార్యక్రమాలకు మాజీ గవర్నర్ రాధాకృష్ణ, సభ్యులు హకీమ్ విశ్వ ప్రసాద్, దొడ్ల రాధా రాజవర్ధన్ రెడ్డి, దర్శి రాజయ్య, వాస లక్ష్మి రాఘవేందర్, తెప్ప శ్రీను, రామకృష్ణారెడ్డి, సురేష్ కుమార్ లు ఆర్థికంగా సహకరించారు. సేవా కార్యక్రమాల తరువాత క్లబ్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గవర్నర్ చేతుల మీదుగా మాజీ అధ్యక్షులను సన్మానించారు. మాజీ గవర్నర్ రాధాకృష్ణ, మాజీ అధ్యక్షులు దర్శి రాజయ్య, రాచూరి వెంకట రాజ, దొంతు శంకర్, డిస్ట్రిక్ట్ మెంబెర్ షిప్ కో ఆర్డినేటర్ హకీమ్ విశ్వ ప్రసాద్, లక్ష్మి నరసింహ గౌడ్, కాబినెట్ మెంబర్ చంద్ర శేఖర్ రెడ్డి, వాస రాఘవేందర్, దొడ్ల ఈశ్వర్ రెడ్డి, కాబినెట్ మెంబర్ దొడ్ల ఇందుమతి, కాబినెట్ మెంబర్ దొడ్ల రాజవర్ధన్ రెడ్డి, జోన్ ఛైర్ పర్సన్ దొడ్ల రాధా రెడ్డి, కాబినెట్ మెంబర్ తెప్ప శ్రీను, రామచంద్ర రెడ్డి, ప్రేమ్ కుమార్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి లను ఘనంగా సత్కరించారు. మాజీ అధ్యక్షులు అందరూ కలసి ప్రస్తుత అధ్యక్షులు నరేందర్ రెడ్డి ని, కార్యదర్శి సురేష్ కుమార్ ని, కోశాధికారి పరమేశ్వర్ రెడ్డి ని సత్కరించారు. సేవా కార్యక్రమాల తరువాత క్లబ్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గవర్నర్ చేతుల మీదుగా మాజీ అధ్యక్షులను సన్మానించారు. మాజీ గవర్నర్ రాధాకృష్ణ, మాజీ అధ్యక్షులు దర్శి రాజయ్య, రాచూరి వెంకట రాజ, దొంతు శంకర్, డిస్ట్రిక్ట్ మెంబెర్ షిప్ కో ఆర్డినేటర్ హకీమ్ విశ్వ ప్రసాద్, లక్ష్మి నరసింహ గౌడ్, కాబినెట్ మెంబర్ చంద్ర శేఖర్ రెడ్డి, వాస రాఘవేందర్, దొడ్ల ఈశ్వర్ రెడ్డి, కాబినెట్ మెంబర్ దొడ్ల ఇందుమతి, కాబినెట్ మెంబర్ దొడ్ల రాజవర్ధన్ రెడ్డి, జోన్ ఛైర్ పర్సన్ దొడ్ల రాధా రెడ్డి, కాబినెట్ మెంబర్ తెప్ప శ్రీను, రామచంద్ర రెడ్డి, ప్రేమ్ కుమార్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి లను ఘనంగా సత్కరించారు. అనంతరం మాజీ గవర్నర్ రాధాకృష్ణ ప్రసంగిస్తూ క్లబ్ ను ఒక క్రమ పద్ధతి లో నడపడానికి సహకరిస్తున్న సభ్యులకు అభినందనలు తెలియ చేశారు. డిస్ట్రిక్ట్ మెంబెర్ షిప్ కోఆర్డినేటర్ హకీమ్ విశ్వప్రసాద్ ప్రసంగిస్తూ తన మీద నమ్మకం తో డిస్ట్రిక్ట్ లో అతి ముఖ్యమైన పదవి మెంబెర్షిప్ కోఆర్డినేటర్ పదవి ఇచ్చిన డిస్ట్రిక్ట్ గవర్నర్ కి కృతజ్ఞతలు తెలియ జెసారు. జోన్ చైర్ పర్సన్ దొడ్ల రాధా రెడ్డి ప్రసంగిస్తూ చక్కని సేవా కార్యక్రమాలు చేస్తున్న క్లబ్ కార్యవర్గాన్ని అభినందించారు. డిస్ట్రిక్ట్ గవర్నర్ ఆఫీషియల్ విసిట్స్ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ పి ఎస్ న్ రాజు క్లబ్ సభ్యులకు శు భాకాంక్షలు తెలిపారు. మాజీ అధ్యక్షులు అందరూ కలసి ప్రస్తుత అధ్యక్షులు నరేందర్ రెడ్డి ని, కార్యదర్శి సురేష్ కుమార్ ని, కోశాధికారి పరమేశ్వర్ రెడ్డి ని సత్కరించారు. క్లబ్ కార్యదర్శి సురేష్ కుమార్, వందన, సమర్పణ తో కార్యక్రమం ముగించారు.



# ముడుమాల్ పాఠశాలలో ఘనంగా ఉగాది వేడుకలు

కృష్ణ, మార్చి 18 (జనం సాక్షి ): మండలంలోని ముడుమాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం ఉగాది పర్వదినం సందర్భంగా బుధవారం పాఠశాలలో ఉగాది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఉగాది వేడుకలలో సరస్వతి దేవి విగ్రహానికి పూలమాల లు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు,విద్యార్థులు శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలుసుకునీ ఉగాది షడ్రుచుల, పచ్చడి సేవించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్, ఉపాధ్యాయులు భారతి,రవికుమార్, ఆస్మా నిషాత్,వాలంటీర్ శిరీష, సర్వీస్ పర్సన్స్ సోఫీ,శివమ్మ మధ్యాహ్న భోజన కార్మికులు పద్మ,సురేఖ,నర్సమ్మ,హఫీజ మరియు గుడేబల్లూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ బాలపిరు మృతదేహానికి నివాళులర్పించిన నాయకులు

**- మృతదేహాన్ని మెడికల్ కళాశాలకు అప్పగించిన బంధువులు**

వీపనగండ్ల,మార్చి 19 (జనం సాక్షి)
వీపనగండ్ల మండలం బొల్లారం గ్రామానికి చెందిన కామ్రేడ్ బాలాపీరు (83) అనారోగ్యంతో మంగళవారం రాత్రి చనిపోయారు.బుధవారం బాలపీరు అంతిమయాత్రలో జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి పుట్ట అంజనేయులు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.డి జబ్బార్,మండల సిపిఎం నాయకులు వీపనగండ్ల మండల సిపిఎం పార్టీ కార్యదర్శి డి బాల్ రెడ్డి, సంగినేనిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మౌలాలి,ఎం రాజు, జిల్లా నాయకులు ఎం కృష్ణయ్య,కామ్రేడ్ బాలపిరు కుమారుడు కృష్ణ ప్రసాద్, పార్టీ గ్రామ, మండల నాయకులతో కలిసి ఎర్రజెండా పూలదండ వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ యాబై ఏండ్ల క్రితము బొల్లారం గ్రామములో సిపిఎం పార్టీ స్థాపించడం కీలకపాత్ర పోషించారని అన్నారు. ప్రజా సమస్యల పైన నిత్యం పోరాటం చేస్తూ ప్రజా ఉద్యమాలలో పాల్గొని ప్రజా సమస్యల పరిష్కారం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తి అని గుర్తు చేశారు. భౌతిక దేహాన్ని కుటుంబ సభ్యులు,పార్టీ నాయకులతో కలిసి వనపర్తి మెడికల్ కాలేజీ కి భౌతికయాన్ని అప్పజెప్పారు.మెడికల్ కాలేజీ భౌతికాయాన్ని ఇవ్వడాన్ని పార్టీ శ్రేణులు గ్రామ ప్రజలు హర్షించారు.ఈ కార్యక్రమంలో ఎం.రాజు సోషల్ మీడియా నాయకులు శంకర్,మండల నాయకులు ఎం.కృష్ణయ్య, ఆశన్న, ఖాజా హుస్సేన్,దేవేందర్, శ్రీనివాసులు, కాకం ఆంజనేయులు,వి కృష్ణయ్య,బాల గౌడ్, వెంకటస్వామి,తిరుపతయ్య, శివ,శంకర్, కుటుంబ సభ్యులు కృష్ణ ప్రసాద్,చిట్టెమ్మ బంధుమిత్రులు, ప్రజలు పాల్గొన్నారు.



# పెద్ద కొండన్నకు మాజీ మంత్రి నివాళ్లు



వనపర్తి బ్యూరో మార్చి 18 జనం సాక్షి

వనపర్తి మండలం, అచ్చుతాపురం గ్రామానికి చెందిన గ్రామ అధ్యక్షులు శ్రీనివాసులు తండ్రి పెద్ద కొండన్న ఆకస్మికంగా మృతి చెందారు. ఇట్టి విషయం తెలుసు కొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బుధవారం నాడు వారి నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి పూల మాల, వేసి నివాళు లు అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు.మాజీ మంత్రి వెంట,వెంకట్ సాగర్,సర్పంచి శాంతయ్య, చిట్యాల రాము,మాజీ సర్పంచ్ శారద, ఆశన్న నాయుడు,విష్ణువర్ధన్ రెడ్డి,నరసింహ, వెంకటయ్య, సి సి రెడ్డి, రమేష్, కృష్ణ, దస్తగిరి, రమేష్,రాముడు రమేష్ నీలయ్య, వెంకటస్వామి, గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు చిట్యాల రాము, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



ముమ్మాలా రామచంద్రయ్యను పరామర్శించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి మైత్రి ఆసుపత్రిలో బ్రెయిన్ స్ట్రోక్ తో వనపర్తి మండలం అచ్చుతాపురం గ్రామానికి చెందిన ముమ్మాలా రామచంద్రయ్య చికిత్స పొందుతున్నారు.ఇట్టి విషయం తెలుసుకొన్నా, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి బుధవారం నాడు, ఆసుపత్రికి వెళ్లి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నరు. అలాగే వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి,మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. మాజీ మంత్రి వెంట జాత్రు నాయక్, వెంకట్ సాగర్, చిట్యాల రాము, మాజీ సర్పంచ్ శారద ఆసన నాయుడు, విష్ణువర్ధన్ రెడ్డి, కుమార్, నరసింహనాయుడు, నాయకులు ,కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.



## ఇష్టంతో చదివితే ఏదైనా సాధ్యమే : ఎంఇఒ

వీపనగండ్ల మార్చి19 (జనం సాక్షి)
వీపనగండ్లమండల కేంద్రంలోని డాఫోడీల్స్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో 5 వ తరగతి చదువుతున్న విద్యార్థి ఆరవ తరగతి ప్రవేశం కోసం నిర్వహించిన నవోదయ ప్రవేశ పరీక్షలో 100 మార్కులకు గాను95 మార్కులు సాధించి ఆల్ ఇండియా 13వ ర్యాంకు సాధించి ఉమ్మడిమహబూబ్ నగర్ జిల్లాలోని వట్టెం నవోదయ పాఠశాలకు ఎంపికయ్యారు.బుధవారం మండల విద్యాధికారి నరసింహ శాలువతో సన్మానించి జ్ఞాపకం అందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో చదువుతే విజయం వారి సొంతమవుతుందని అన్నారు.మారుమూల ప్రాంతంలో విద్యనభ్యసిస్తూ ఆల్ ఇండియా ర్యాంకు సాధించిన విద్యార్థి ఆసిఫ్ ను ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి భవిష్యత్తులో పోటీ పరీక్షలలో విజయం సాధించాలని ఆకాంక్షించారు.విద్యార్థి ప్రతిభకు సహకరించిన ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.రాముడు,ఉపాధ్యాయ బృందం వెంకటేష్, అంజ నేయులు, లక్ష్మి, మాసుంబి, సుచిత,దీపిక, రాధ,నిహారిక, ఆఫ్రిన్ పాల్గొన్నారు.

## మేడికొండ గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు



అయిజ (జనం సాక్షి) : అయిజ మండలంలోని మేడికొండ గ్రామంలో బుధవారం రోడ్ల మరమ్మత్తు పనులు చేపట్టారు. ఏఐసీసీ కార్యదర్శి ఎస్.ఏ. సంపత్ కుమార్, సహకారంతో, అయిజ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు మేడికొండ లక్ష్మీకాంత రావు నేతృత్వంలో నిర్వహిస్తున్నారు . గ్రామ సర్పంచ్ లైజమ్మ,ఉప సర్పంచ్ రాధా, ఆధ్వర్యంలో జడ్‌పీహెచ్‌ఎస్ పాఠశాల మైదానంలో అపరిశుభ్రత వల్ల విద్యార్థులు ఇబ్బంది పడకు ండా మట్టి వేయించి శుభ్రపరిచారు. అదేవిధంగా గ్రామంలోని అన్ని వార్డుల్లో మట్టి రోడ్ల మరమ్మతు పనులు పూర్తి చేశారు. ఈ సందర్భంగా మేడికొండ లక్ష్మీకాంత రావు మాట్లాడుతూ మేడికొండ గ్రామ అభివృద్ధికి డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్ సేవలు అమూల్యమైనవని తెలిపారు. గ్రామ సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, వెంటనే స్పందిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్న నాయకుడిగా ఆయన నిలుస్తున్నారని అన్నారు. మేడికొండ గ్రామాన్ని మరింత అభివృద్ధిలోకి తీసుకు రావడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో ఆయన సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మప్ప స్వామి దేవాలయంలో భక్తులు



మల్దకల్ మార్చి 18(జనంసాక్షి)కోరిన కోరికలు తీర్చే కలియుగ ప్రత్యక్ష దైవం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం అమావాస్య రావడంతో వేలాది మంది భక్తులు క్యూలైన్ ద్వారా శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్నారు. దేవాలయంలో ఉదయం అభిషేకాలు అర్చనలు అనంతరం ఆలయ అర్చకులు వాల్మీకి పూజారులు భక్తులకు స్వామివారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.దేవాలయ వ్యవస్థాపక వంశీయుడు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు,ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అసౌకర్యం లేకుండా ఏర్పాటు చేశారు.అమావాస్య సందర్భంగా దేవాలయ ఆవరణలోశ్రీనివాస కళ్యాణం హరికథను ప్రముఖ భాగవతార్ ఆంజనేయులు, ఆలపించగా తబల బండలయ్య,హార్మోని సుధాకర్ సహకారం అందించారు.దేవాలయానికి వచ్చిన భక్తులకు రాయచూరు జిల్లా గదారం సత్యమ్మ వీరన్న దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా,రాత్రి భక్తులకు శాంతినగర్ శివ శివాని స్కూల్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర రావు పాల్గొన్నారు.

# పాండేశ్వర్ రెడ్డి అంతిమయాత్రలో ఎమ్మెల్యేలు



పెబ్బేరు మార్చి 18 (జనం సాక్షి)
పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి భర్త పాండేశ్వర్ రెడ్డి మృతిచెందారు. బుధవారం నిర్వహించిన అంతిమయాత్రలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేగారెడ్డి, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. హైదరాబాదులోని నానక్ రామ్ గూడాలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అదేరోజు మంగళవారం హాస్పిటల్ వద్దకు చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. పాండేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులుగా గుర్తింపు పొందారు. ఈ క్రమంలోనే వారి కుటుంబంలో మార్కెట్ చైర్మన్ పదవిని పొందారు. పాండేశ్వర్ రెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఖననం చేసే వరకు అక్కడే ఉండి మట్టి వేసి శ్రద్ధాంజలి ఘటించారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి పండేశ్వర్ రెడ్డి అంతిమయాత్రలో పాల్గొని నివాళు లర్పించారు.
కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మార్కెట్ చైర్మన్, శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, కార్యక్రమంలో పెబ్బేరు వనపర్తి పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ మండల నాయకులు పట్టణ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు క్రీడాల్లోనూ రాణించాలి

బీరం హర్షవర్ధన్ రెడ్డి



చిన్నంబావి మార్చి 18 జనం సాక్షి
చిన్నంబావి మండల కేంద్రంలోని ఉగాది పండగ సందర్భంగా ఏర్పాటు చేసిన కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా కొల్లాపూర్ మాజీ శాసనసభ్యులు బీరం హర్షవర్ధన్ రెడ్డి హాజరయ్యారు. బీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా అందరికీ ఉగాది శు భాకాంక్షలు తెలిపారు. ఇలాంటి క్రీడా పోటీల నిర్వహణ వల్ల యువకుల మధ్య స్నేహబంధం పెరగడం తోపాటు ఆటల పట్ల పట్టుదల పెరుగుతుందని అన్నారు. విద్యతోపాటు క్రీడా నైపుణ్యత కూడా ఉండాలని అన్నారు. స్నేహపూర్వకంగా క్రీడలను ఆడి ఓడిపోయిన నిరుత్సాహపడకుండా ఓటమి గెలుపుకు నాందిగా భావించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ, మాజీ జెడ్పిటిసి వెంకటరామమ్మ, మాజీ వైస్ ఎంపీపీ పుష్పలత, మాజీ సర్పంచులు గోవింద్ శ్రీధర్ రెడ్డి, రంజిత్ కుమార్, మాజీ అధ్యక్షుడు ఈదన్న యాదవ్, సర్పంచ్ శరత్ రెడ్డి, కేశిరెడ్డి చిన్నారెడ్డి, రాజు రెడ్డి, శేఖర్ యాదవ్, ఆనంద్ యాదవ్, వడ్డేమాన్ రామకృష్ణ, తగరం ఉగ్ర నరసింహ, జెవికే నాయుడు, పరిమళ ప్రకాష్, జింకల రమేష్, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జుట్టయకుంటకట్ట అక్రమ దారులపై చర్యలు తీసుకోవాలి

డిప్యూటీ తాసిల్దార్‌కు వినతి..

బిజినేపల్లి, మార్చి 18 జనం సాక్షి
మండల కేంద్రానికి సమీపంలో గల జుట్టయకుంటసర్వే నెంబర్,458.17ఎకరాల10కుంటాలజుట్టయ్య కుంటకట్ట ను తొలగించి మండల కేంద్రానికి చెందిన కొంతమంది వ్యక్తులు ఆక్రమణకు గురి చేస్తున్నారనివారి పైన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ తాసిల్దార్ రవికుమార్ కు బుధవారంమత్స్య సహకార సంఘం మండల అధ్యక్షులు తుమ్మల అల్లోజి.మండల మాజీ రైతు సమితి అధ్యక్షులు నెల్లికంటి మహేశ్వర్ రెడ్డి.మాజీ ఎంపీటీసీబాల మషయ్య,మత్స్య సహకార సంఘం నాయకులు శ్రీశైలం,శివ, కరిగళ్ళ సుదర్శన్,గఫూర్ లు బుధవారండిప్యూటీ తాసిల్దార్ రవికుమార్ కు వినతి పత్రం అందజేశారు. అంతకుముందు అదనపు కలెక్టర్, ఇరిగేషన్ ఈఈలకు వినతి పత్రం సమర్పి ంచినట్లు తెలిపారు.ఇట్టి కుంట సర్వేనెంబర్ 458 , 17 ఎకరాల 10 కుంటలు ఉన్నదని, ఇట్టి జుట్టయ్య కుంటకు అనుసంధానంగా మూడు గొలుసు కట్టు చెరువులు కూడా ఉన్నాయని, ఇట్టిగుంట అక్రమలకు గురి కావడం వలన మత్స్యకారులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో 1996లో వరదల కారణంగా కుంట తెగిపోవడంతో పూర్తి నిధులతో ఇట్టి కుంటలు మరమ్మత్తులు కూడా చేయడం జరిగిందని తెలియజేశారు. అక్రమలకు గురి చేసుకుంటున్నా వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు.



## నిబద్ధతతో పనిచేయాలి

నుంచి సరఫరా అయ్యే నీటి వినియోగంపై వివరాలు తెలుసుకున్నారు. పలుచోట్ల అధికారుల నిర్లక్ష్యం వల్ల చిన్న చిన్న సమస్యలు పరిష్కారం కాకపోవడంతో తాగునీటి సమస్య ఏర్పడినట్లు గుర్తించారు. రామన్పాడు తాగునీటి సరఫరా, మిషన్ భగీరథ తాగునీటి సరఫరాలకు సంబంధించి ఎప్పుడు సమస్యలనప్పుడే పరిష్కరించాలని సూచించారు.విద్యుత్ పరమైన,సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ ఈ తిరుపతయ్య కి,మిషన్ భగీరథ నీరు ప్రతి ఇంటికి చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, మిషన్ భగీరథ ఈ ఈ కి ఎమ్మెల్యే ప్రత్యేకంగా సూచించారు. మున్సిపాలిటీలో తాగునీటి సరఫరాకు అసలు నియమించిన 74 మంది ఉద్యోగస్తులు ఇతరత్రా పనులు చేస్తున్నారని వారిని వెంటనే మాన్పించి కేవలం తాగునీటి సరఫరా పనిని అప్పగించారని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు.వాటర్ లైన్మెన్ లతో మాట్లాడి నేరుగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు.చిన్న చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని,పట్టణంలోని కాలనీలలో గల నల్లాలకు ఆఫ్ ఆన్ నియంత్రిక లేకపోవడంతో తాగునీరు వృధా అవుతుందని లైన్మెన్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. దాదాపు 200 బోర్లు ఉన్నాయని అందులో కొన్నిట్లలో మోటర్లు లేక నిరుపయోగ ఉన్నాయని ప్రతి బోర్డు వినియోగంలోకి తీసుకురావాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బుగ్గపల్లి తండా, గుంపుగట్టు వద్ద ఎలాంటి విద్యుత్ సమస్య లేకుండా చూసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.మున్సిపాలిటీలో కావలసినంత మాన్ పవర్ పెంచుకోవాలని ఎక్కడ సమస్య ఉన్న వెంటనే పరిష్కరించాలని సూచించారు. అధికారులు ప్రతిరోజు జరిగే రోజువారి వివరాలను మున్సిపల్ చైర్మన్ కి ప్రతిరోజు వివరించాలని,అదేవిధంగా ప్రత్యేక సమయం కేటాయించుకుని పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను నమోదు చేసుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు.పని చేయాలనుకుంటే పాత పద్ధతులు మానుకోవాలని విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది మాత్రం లేదని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ వనపర్తి మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు,అధికారులు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధికి ఐటిసి బంధన్ దోహదం

తూప్రాన్ మార్చి 18 (జనం సాక్షి): గ్రామీణ మహిళల అభివృద్ధికి ఐటిసి బంధన్ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఐటీసీ బంధం సంస్థ ఏసీ నబీన్ సర్కార్ తెలిపారు. మనోహరాబాద్ దండుపల్లి ఐటిసి కార్యాలయంలో జరిగిన శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. దండుపల్లి గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబనకు బలమైన పునాది వేస్తూ ఐటిసి సంస్థ అమలు చేస్తున్న బంధన్ ప్రాజెక్ట్‌కు రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, దండుపల్లి గ్రామంలోని ఐటిసి ప్రథమ్ కార్యాలయంలో ఘనంగా గ్రాడ్యుయేషన్ సెర్మనీ నిర్వహించారు. ఈ కార్యక్రమం మహిళల సాధికారత, స్వయం ఉపాధి అవకాశాల ప్రోత్సాహం మరియు గ్రామీణ అభివృద్ధికి ఐటిసి సంస్థ చేస్తున్న కృషిని ప్రతిబింబించింది. ఈ కార్యక్రమంలో భాగంగా బంధన్ ప్రాజెక్ట్ ద్వారా లబ్ధి పొందిన మహిళలు తమ జీవితాల్లో వచ్చిన మార్పులను భావోద్వేగంగా వివరించారు. వారు మాట్లాడుతూ
"మాకు ఎటువంటి స్థిరమైన ఆదాయం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో ఐటిసి బంధన్ సంస్థ మాకు ఉపాధి అవకాశాలను కల్పించింది. ఈ అవకాశాల ద్వారా మేము స్వయం ఉపాధిని ఏర్పరుచుకుని, మా కుటుంబాలను ఆర్థికంగా నిలబెట్టుకోగలిగామని అన్నారు.




మా పిల్లలకు మెరుగైన విద్య, పోషకాహారం అందించగలుగుతున్న మనీ అన్నారు. మా జీవితాల్లో వచ్చిన ఈ మార్పు ఐటిసి సంస్థ సహకారంతోనే సాధ్యమైంద అని ఐటీసీ బంధన్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు.
కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మనోహరాబాద్ ఎంపీడీవో శ్రీమతి ప్రీతి రెడ్డి , ఏఓ శ్రీమతి స్రవంతి , ఏఎస్ఐ శ్రీనివాస్ , ఏపీవో నారాయణ ఏపిఎం వెంకటేశ్వర్లు హాజరై మహిళల సాధికారతపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబం మరియు సమాజం అభివృద్ధి సాధ్యమవుతుందని వారు పేర్కొన్నారు.ఐటీసీ వారు ఇలాంటివి మరెన్నో కరెక్రమాలు అందించాలని , ఇంకా గొప్పస్థాయికి ఎధాగాలని ముందుకు ముందుకు సాగాలని అన్నారు.
మనోహరాబాద్ సర్పంచ్ చీర్ల భాస్కర్ , దండుపల్లి సర్పంచ్ నాగరాజు , ఉప సర్పంచ్ నాగరాణి గ్రామీణ మహిళల అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.
ఐటిసి సంస్థ నుండి ఆనంద్ జాడే, శివరాం (హెచ్ఆర్), శివ సాయి (ఫైనాన్స్ హెచ్ఆర్), బిస్కెట్ ప్రాజెక్ట్ నుండి కుంతల్ , ఎన్జీవోస్ ఇంచార్జ్ ప్రదీప్ కుమార్ , బంధన్ సంస్థ ఏసీ నబిన్ సర్కార్ , పంచాయతీ సెక్రటరీలు, ఐటిసి ఇతర ఎన్జీవో ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
మహిళలకు శిక్షణ పూర్తయిన గుర్తింపుగా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి మహిళ తన జీవితంలో కొత్త దిశగా ముందుకు సాగేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ గ్రాడ్యుయేషన్ సెర్మనీ ద్వారా మహిళలలో ఆత్మవిశ్వాసం పెంపొందించడమే కాకుండా, స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించడానికి ఐటిసి సంస్థ చేస్తున్న కృషి నీ అభినందించారు.

# వినియోగంలోకి సమీకృత మార్కెట్ యార్డ్

సగం తగ్గించడం వనపర్తి ఎమ్మెల్యే కృషి ఎంతో వెలకట్టలేనిదని అన్నారు. ఈ సమీకృత వ్యవసాయ మార్కెట్ యార్డులో సూపర్ మార్కెట్ తో పాటు, బాంకేట్ హాల్, మాంసం మార్కెట్, ఇతర కూరగాయల మార్కెట్ ఇతర వ్యాపారాలకు సంబంధించిన షాపులకు గతంలో ఉన్న కిరాయిలను తగ్గించడం జరిగిందని ఆయన తెలిపారు. వినియోగదారుల ప్రయోజనాల దృష్ట్యా ఇంటిగ్రేటెడ్ మార్కెట్లను క్రియాశీలకంగా మార్చడానికి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డులో విద్యుత్ ఛార్జీలు,శుభ్రత, తో పాటు నిర్వహణ ప్రతి నెల ఖర్చులు తీర్చడానికి ప్రతి నెల వచ్చే ఆదాయాన్ని పొందడానికి ,అంతేకాక వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డు ఆర్థిక భారాన్ని నివారించడానికి ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని బండారు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ షాపులను వనపర్తి వ్యవసాయం మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో కేటాయించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ షాపులను బహిరంగ వేలం ద్వారా కాకుండా లాటరీ పద్ధతిలో షాపులను కేటాయించడం జరుగుతుందని ఆయన వివరించారు. షాపుల కిరాయి వివరాలు ఈ విధంగా ఉన్నాయని ఆయన తెలిపారు. గ్రౌండ్ ఫ్లోర్ లో మొత్తం 32 షాపులు ఉన్నాయని అదే విధంగా మొదటి అంతస్తులో 49 షాపులు ఉన్నాయని వివరించారు. షాపుల తో పాటు ఖాళీ స్థలం కూడా ఉంటుందని తెలిపారు. గ్రౌండ్ ఫ్లోర్ లో 1 నుంచి ఆరు షాపులకు గతంలో 5229 రూపాయలు ఉన్న కిరాయి ప్రస్తుతం తగ్గించిన ధర ప్రకారం ఒక్కొక్క షాపుకు కేవలం 3300 అద్దె కిరాయి నిర్ణయించినట్లు తెలిపారు. అదేవిధంగా 7 నుంచి 12 షాపుల వరకు గతంలో 3853 రూపాయలు ఉన్న కిరాయి ప్రస్తుతం తగ్గించిన ధర ప్రకారం ఒక్కొక్క షాపుకు 2800 మాత్రమే ఉంటుందని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. అదేవిధంగా 13 నెంబర్ నుంచి 20 వరకు గల షాపులకు గతంలో 5229 రూపాయలు ఉన్న కిరాయి ప్రస్తుతం తగ్గించిన కిరాయి ప్రకారం 3300 నిర్ణయించినట్లు తెలిపారు. అదేవిధంగా బ్యాంకు కోసం సూపర్ మార్కెట్ కిరాయి నిమిత్తం గతంలో బ్యాంకు కోసం 85029 రూపాయల కిరాయి ఉండగా ప్రస్తుతం తగ్గించిన కిరాయి ప్రకారం బ్యాంకు ఏర్పాటు కోసం కేవలం 25 వేల రూపాయలకు కిరాయి మాత్రమే నిర్ణయించినట్లుతెలిపారు. అదేవిధంగా సూపర్ మార్కెట్ షాపుల కిరాయి గతంలో 79,508 ఉన్నదని ప్రస్తుతం తగ్గించిన కిరాయి ప్రకారం సూపర్ మార్కెట్ అద్దెకిరాయి కేవలం ప్రతినెల 25 వేల రూపాయలు నిర్ణయించినట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. వీటితోపాటు మొదటి అంతస్తు ఫస్ట్ ఫ్లోర్ లో 33 నుంచి 38 నెంబర్ వరకు గల షాపులు గతంలో 5229 రూపాయలు కిరాయి ఉండగా ప్రస్తుతం అతి కిరాయి నెలకు 2800 రూపాయలుగా నిర్ణయించినట్లు వివరించారు. 39 నుంచి 44 నెంబర్ వరకు గల షాపులకు గతంలో 3,853 రూపాయల కిరాయి ఉండగా ప్రస్తుతం తగ్గిన కిరాయి ప్రకారం 2,500 రూపాయల కిరాయి మాత్రమే నిర్ణయించినట్లు చెప్పారు. అదేవిధంగా 45 నెంబర్ నుంచి 81 నెంబర్ వరకు గల షాపులకు గతంలో ప్రతినెల 6,667 రూపాయలు కిరాయి ఉండగా ప్రస్తుతం తగ్గించిన కిరాయి ప్రకారం కేవలం 3,000 రూపాయల కిరాయి మాత్రమే నిర్ణయించినట్లు ఆయన వివరించారు. అదేవిధంగా ఫస్ట్ ఫ్లోర్ లో బాంక్వెట్ హాల్ కిరాయి గతంలో 1,81087 రూపాయల కిరాయి నిర్ణయించగా ప్రస్తుతం తగ్గించిన కిరాయి ప్రకారం ప్రతినెల కేవలం 50 వేల రూపాయలు కిరాయి మాత్రమే నిర్ణయించినట్లు ఆయన వివరించారు. ఈ విధంగా సమీకృత వ్యవసాయ మార్కెట్ యార్డులో అన్ని షాపులకు సగానికి సగం 50% కిరాయిలు వ్యాపారస్తుల సంక్షేమం దృష్ట్యా వనపర్తి శాసనసభ్యుడు తూడి మేఘా రెడ్డి కోరిక మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి తోపాటు తెలంగాణ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తోపాటు ఆ శాఖ అధికారులను ఒప్పించి మెప్పించి ఈ గొప్ప నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఆయనకి సందర్భంగా ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. షాపులను తొందర్లోనే వ్యాపారస్తులకు కేటాయించడం జరుగుతుందని వనపర్తి జిల్లా కేంద్రంలో ఎక్కడ చూసినా రోడ్ల పైన విచ్చలవిడిగా వ్యాపారస్తులు వ్యాపారాలు కొనసాగిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న నేపథ్యంలో ఈ సమీకృత వ్యవసాయ మార్కెట్ యార్డులోని షాపులు ఎంతో దోహదం చేస్తాయని ప్రతి ఒక్కరు షాపు యజమానులు వ్యవసాయ మార్కెట్ యార్డులోని షాపుల్లో తమతమ వ్యాపారాలు కొనసాగించుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ సూచించారు.



## మహిళలకు స్వయం ఉపాధి దిశగా శిక్షణ

రామచంద్రాపురం , మార్చి 18(జనం సాక్షి) భారతి నగర్ డివిజన్ వార్డు కార్యాలయంలో మహిళలకు తోలు బొమ్మలు, పర్యావరణహిత దీపపు షెడ్ తయారీపై శిక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో, సురక్ష సేవా సంఘం సౌజన్యంతో ఈ కార్యక్రమం జరిగింది. శిక్షణ చివరి రోజు ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, సురక్ష సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కిక్కర గోపీ శంకర్ యాదవ్, పటాన్‌చెరు నియోజకవర్గ పాస్టర్ల అధ్యక్షుడు ప్రశాంత్ పాల్గొన్నారు. మహిళలకు తోలు బొమ్మల తయారీ, నిర్వహణతో పాటు పర్యావరణ హిత దీపపు షెడ్ తయారీపై ప్రాయోగికంగా శిక్షణ అందించారు. ఈ శిక్షణతో మహిళలు స్వయం ఉపాధి అవకాశాలు పొందుతూ ఆర్థికంగా స్వావలంబన సాధించగలరని నిర్వాహకులు తెలిపారు. పాల్గొన్న మహిళలు శిక్షణపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, ఇలాంటి కార్యక్రమాలు తమకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. కార్యక్రమం విజయవంతానికి సహకరించిన నిర్వాహకులు, శిక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, అసిస్టెంట్ ప్రొఫెసర్ స్నేహలత, జిల్లా సురక్ష సేవా సంఘం ఇంచార్జి ఆరతి, వై డి సి ఇంచార్జి తులసి తదితరులు పాల్గొన్నారు. గ్రామీణ మహిళల అభివృద్ధి కోసం ఇలాంటి శిక్షణలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

## ఘనంగా మల్లన్న రథోత్సవం





వెల్దుర్తి మార్చి 18 జనం సాక్షి : వెల్దుర్తి మండలం లోని బస్వాపురం గ్రామంలో వెలిసిన శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి 49వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా మంగళ వారం రథోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు గత మూడు రోజులుగా వార్షికోత్సవ వేడుకలు కన్నుల పండుగ సాగింది. ఉదయాన్నే స్వామివారి షావ కార్యక్రమాన్ని ఉదయాన్నే నిర్వహించారు అశేష సంఖ్యలో ఈ కార్యక్రమానికి భక్తులు హాజరై ఘనంగా నిర్వహించారు వేద పండితుల మంత్ర ఉత్సర్ల మధ్య మల్లన్న రతాన్ని వేలాది మంది భక్తులు తాడుతో లాగుతూ హరహర మహాదేవ్ శంభో శంకర అంటూ శోభాయాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలం నుండే కాకుండా ఉమ్మడి మెదక్ జిల్లా నుండి భక్తులు అశేష సంఖ్యలో పాల్గొన్నారు ఆలయ కమిటీ నిర్వాహకులు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు ఏర్పాటు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు మాట్లాడుతూ దేవాలయాల్లో వార్షికోత్సవ వేడుకలు నిర్వహించడం వల్ల సమాజానికి మంచి జరుగుతుందన్న ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన అన్నారు.

## కోహెడ గ్రామ పంచాయతీ దుకాణ సముదాయం, అంగడి వేలం




కోహెడ మార్చి 19:(జనంసాక్షి): కోహెడ గ్రామపంచాయతీ పాత భవనములలోని 3 షట్టర్లు, నూతన కాంప్లెక్స్ లోని 14 షెటర్లు అలాగే వారసంత అంగడి వేలం తేది 25 మార్చి బుధవారం, ఉదయం 11:00 లకు వేయబడును. బహిరంగ వేలంలో పాల్గొనాలనుకునే వారు గ్రామ పంచాయతీకి ఎలాంటి బకాయి ఉండరాదు. ముందుగా సర్పంచ్ , పంచాయతీ సెక్రెటరీ జీపీ కోహెడ , అకౌంట్ 62302055785 ఎస్ బి ఐ కోహెడ పేరు మీద 1).(3) ఓల్డ్ షాపులకు 50000/- యాబై వెయిల రూపాయలు 2).నూతన కాంప్లెక్స్ లోని(14 )షాపుల కు 20,000/- ఇరవై వేల రూపాయలు,3). వారసంత అంగడి వేలం50,000/- యాభైవేల రూపాయలు, డి ఎ తీసి ముందుగా జీపీ లో సమర్పించాలి . ఆలా కాకుండా నగదు ద్వారా చెల్లించవచ్చునని పంచాయతీ కార్యదర్శి బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. పై వేలం యొక్క కాలపరిమితి 01.04.2026 నుండి 31.03.2027 వరకు సంవత్సరానికి నిర్ణయించబడినది.

## వేపచెట్లకు డై బ్యాక్ తెగులు సమస్య

### అంతరించిపోతున్న వృక్ష సంపద

వెల్దుర్తి మార్చ్ 18 జనం సాక్షి



ఉగాది పచ్చడికి వేప పువ్వు కరువైంది. కొత్త సంవత్సరానికి నాంది పలికే ఉగాది పండుగలు పచ్చడికి ఓ ప్రత్యేకత ఉంది. ఈ పండుగలు షెడు రుచులను తెలిపే వాటిలో వేపపువ్వు పచ్చడి చేదు అనుభూతి నిస్తుంది. వేప చెట్లకు డై బ్యాక్ తెగులు సమస్య రావడంతో వేపవృక్షాలు అంతరించిపోతున్నాయి. మనిషికి ఆయుర్వేద ఔషధంగా అవసరపడే వేప చెట్లు అంతరించిపోవడంతో ప్రకృతి ప్రేమికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వేపచెట్లకు ప్రమాదకరమైన డైబ్యాక్ తెగుళ్ల బారినపడి ఫంగస్ రావడంతో ఆకులు పసుపు రంగులోకి మారి రాలిపోతున్నాయి దీంతో మూడేళ్లుగా వేపచెట్లు కొమ్మలు ఎండిపోవడంతోఅటవీ శాఖ అధికారులు స్పందించి వేప చెట్ల సంరక్షణ కోసం అవసరపడే మందులను పిచికారి చేసి కాపాడాలని లేకుంటే భవిష్యత్తులో వేప చెట్లు పూర్తిగా కనబడకుండా పోయే ప్రమాదం ఉందని ప్రకృతి ప్రేమికులు తెలిపారు.

## కాంగ్రెస్ హాయంలోనే ముస్లింలకు సంక్షేమ ఫలాలు



### సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్

సదాశివపేట మార్చి 18(జనం సాక్షి) కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే ముస్లింలకు సంక్షేమ ఫలాలు లభిస్తాయని సదాశివపేట మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్ అన్నారు. మండల పరిధి ఇశితబాద్ గ్రామంలో రంజాన్ పండుగ కోసం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రంజాన్ దుస్తులను గ్రామ సర్పంచ్ బలరాం అనిత శ్రీనివాస్,స్థానిక నాయకులతో కలిసి నిరుపేదలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలకు సంక్షేమ ఫలాలు అందించడంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చాట్ల సిద్దప్ప, తహసిల్దార్ బాలరాజ్, గ్రామ ఉపసర్పంచ్ కట్టగోనే శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ మోసిన్, వార్డ్ మెంబర్లు, ఆర్ ఐ సాయి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉగాది శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్



మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 18( జనం సాక్షి ): ఈ ఏడాది ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ జిల్లా ప్రజలందరికీ తెలుగు నూతన సంవత్సర శ్రీ పరాభ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. పచ్చళ్ళు కలయికతో ఉగాది పండుగ రోజు తయారు చేసుకునే ఉగాది పచ్చడి ఒక గొప్ప సందేశం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ పండుగను సంప్రదాయబద్ధంగా ఇంటిల్లిపాది బంధుమిత్రులతో ఆనందంగా జరుపుకోవాలన్నారు. ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, అందరి భాగస్వామ్యంతో అభివృద్ధిలో జిల్లా ముందడుగు వేయాలని అభిలషించారు. అలాగే అదనపు కలెక్టర్ నగేష్ కూడా జిల్లా ప్రజలకు నూతన తెలుగు సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

## కెసిఆర్, హరీష్ రావుల కృషి ఫలితమే నర్మెట అయిల్‌పామ్ ఫ్యాక్టరీ

### మండలం బిఆర్ఎస్ నాయకులు



నంగునూరు, మార్చ్ 18, (జనం సాక్షి) సిద్దిపేట లో అయిల్ ఫామ్ తెచ్చిన ఘనత కెసిఆర్ హరీష్ రావు లదే అని నంగునూర్ మండల బి ఆర్ ఎస్ నేతలు అన్నారు.. మొత్తం రుణమాఫీ మొత్తం చేస్తానని గొప్ప లు చెప్పిన రేవంత్ రెడ్డి నర్మేట లో సగం మందికి రాలేదు అని పూర్తి స్థాయి లో రుణమాఫీ చేసిన తరువాత నే రావాలి అని డిమాండ్ చేశారు.. ఖమ్మం జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న విధానాన్ని చూసి, సిద్దిపేట ప్రాంతంలో కూడా ఈ పంటను ప్రవేశపెట్టాలని మాజీ మంత్రి హరీష్ రావు అప్పటి ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు గహాఆలోచించారని, ఆ సందర్భంలో 2017లోనే ఇక్కడ పరిశోధనలు జరగ్గా, వాతావరణం అనుకూలించదని తేలిందని చెప్పారు.. కానీ 2020లో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీటి లభ్యత పెరగడంతో, హరీష్ రావు గారు స్వయంగా రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. గతంలో రైతుబంధు సాయం సక్రమంగా అందేదని, ఇప్పుడు ఐదు విడతలకు గాను కేవలం రెండు విడతలే ఇచ్చారని, పంట కోతకు వస్తున్నా మిగిలిన సాయం అందలేదని తెలిపారు. ముఖ్యమంత్రి ఈ ఫ్యాక్టరీని ప్రారంభించే సమయంలో రైతులకు రుణమాఫీ మరియు పెండింగ్ సాయంపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అనగోని లింగం గౌడ్, సీనియర్ నాయకులు వేముల వెంకట్ రెడ్డి, దువ్వాల మల్లయ్య, ఎర్ల సోమిరెడ్డి, రాగుల, సారయ్య, కోల రమేష్ గౌడ్, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు సంతోష్ రెడ్డి, కిష్టా రెడ్డి, నాగేంద్రం,వేణు చక్రవర్తి, బెదురు తిరుపతి, నారాయణ, రవీందర్ రెడ్డి, అజీజ్, నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, నార్లపూరం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యజీవితంలో ప్రతి ఒక్కరికీ వ్యాయామం తప్పనిసరి



సదాశివపేట మార్చి 18(జనం సాక్షి) నిత్యజీవితంలో వ్యాయామం ప్రతి ఒక్కరికి తప్పనిసరి అని మెలిగిరిపేట గ్రామ సర్పంచ్ షాబర్దీన్ అన్నారు. సదాశివపేట మండలం ఆరూరు గ్రామంలో మెలిగిరిపేట్ గ్రామ సర్పంచ్ తన సొంత నిధులతో ఏర్పాటుచేసిన జిమ్ సెంటర్ ను ప్రారంభించారు. ఎంతో బిజీగా ఉండే ఈ రోజులలో ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ వహించి, ఉదయాన్నే లేచి ప్రతిరోజు ఒక గంట సేపు వ్యాయామం, యోగా చేస్తే ఆరోగ్యానికి ఎంతో మంచిది అన్నారు. యువత ఫిట్నెస్ గా ఉండాలంటే జిమ్ తప్పనిసరిగా చేయాలని తెలిపారు. జిమ్ చేయడం ద్వారా బాడీలోని భాగాలన్నీ ఫిట్టుగా ఏర్పడి ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సదాశివపేట మున్సిపల్ వైస్ చైర్మన్ రేణుక చిరంజీవి, మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్, ఆరు గ్రామ సర్పంచ్ లావణ్య మధు, సర్పంచులు మగ్దూం పటేల్, బలరాం అనిత శ్రీనివాస్, విజయలక్ష్మి శివానంద గౌడ్, కొమిషట్ పల్లి రఫీ, మల్లేశం, నాయకులు,యువకులు పాల్గొన్నారు.



## రైతు భరోసాకు .. దరఖాస్తు చేయండి : ఏవో

పాపన్నపేట, మార్చి 18 (జనంసాక్షి) : 2026 ఫిబ్రవరి నెలాఖరు వరకు కొత్తగా పట్టా పాసు పుస్తకాలు పొందిన రైతులు రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి పి.శ్రీనివాసరాజు తెలిపారు. యాసంగి 2025-26 కు సంబంధించి కొత్త అప్లికేషన్లు,బ్యాంకు వివరాల నవీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. రైతులు మార్చి 25 లోపు వ్యవసాయ విస్తరణ అధికారుల (ఏఈవో)లను కలిసి పట్టాదార్ పాస్ పుస్తకాలతో పాటు బ్యాంకు అకౌంట్,ఆధార్ కార్డు,చరవాణి నంబర్‌తో దరఖాస్తు చేయాలన్నారు.

## అకాల వర్షానికి కూలిన ఇల్లు

### ఆదుకున్న జెస్సీ గ్రేసీ ఫౌండేషన్ అధ్యక్షులు శ్రీనివాస్

సంగారెడ్డి,మార్చు 18 (జనం సాక్షి) మంగళవారం కురిసిన అకాల వర్షానికి సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండలంలోని బూత్కూర్ గ్రామానికి చెందిన దొడ్ల నర్సమ్మ చెందిన ఇల్లు గాలి వానకు పక్షికంగా దెబ్బతినడమే కాకుండా ఇంటి పై కప్పు రేకులు పూర్తిగా తొలగిపోయాయి. ఇల్లు నిర్మించుకోవడానికి ఆర్థిక పరిస్థితులు లేకపోవడంతో అదే గ్రామానికి చెందిన జెస్సీ గ్రేసీ ఫౌండేషన్ అధ్యక్షులు తలారి శ్రీనివాస్ నర్సమ్మ గృహ నిర్మాణానికి సరిపడా రేకులు, సిమెంట్, పైపులు గృహానికి సహాయం చేయడం జరిగింది. కార్యక్రమంలో గ్రామం పెద్దలు పెట్లోళ్ల వినోద్ పటేల్, చేవెళ్ల సంగమేష్, వార్డ్ మెంబర్ బుమవ్వా, బిఆర్ఎస్ నాయకులు మోష , యువకులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో ‘కార్నివాల్ సెలబ్రేషన్-2026’




సంగారెడ్డి, మార్చి 18 ( జనం సాక్షి ) సంగారెడ్డి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థుల ప్రతిభను వెలికితీసే లక్ష్యంతో ‘కార్నివాల్ సెలబ్రేషన్--2026’ కార్యక్రమాన్ని ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ పి. జానకి దేవి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నృత్యాలు, పాటలు, నాటికలు వంటి వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. విద్యార్థులలో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని ప్రిన్సిపల్ జానకి దేవి తెలిపారు.కార్నివాల్ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన వివిధ వినోద కార్యక్రమాలు, క్రీడా పోటీలు, సాంస్కృతిక ప్రదర్శనలు విద్యార్థులు, తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు కళాశాల యాజమాన్యం తరచూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈఈ విభాగం హెచ్ఓడి వి. ఇందిరా ప్రియదర్శిని, జనరల్ సెక్షన్ హెచ్ఓడి డాక్టర్ ఎస్.ఎన్. పద్మావతి, ఈ సి ఈ ఇంచార్జ్ హెచ్ఓడి ఏ. విద్యాసాగర్, లైబ్రేరియన్ వెంకట్ రెడ్డి, బి. శ్రీనివాస్ గౌడ్, కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



నంగునూరు మార్చ్ 18 (జనం సాక్షి)
నంగునూరు మండలం నర్మెట్ట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ 22వ తేదీన సీఎం ప్రారంభం మరియు ఈనెల 19 గురువారం రోజు రాష్ట్ర మంత్రులచే రైతు మేళా ప్రారంభోత్సవం కార్యక్రమం ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ కే. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు .బుధవారం సంబంధిత అధికారులతో కలిసి ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని సందర్శించిన జిల్లా కలెక్టర్ కే హేమావతి హెలిప్యాడ్ ఏర్పాటు, బహిరంగ సభ ఏర్పాటు మరియు రైతు మేళా కోసం సిద్ధం చేస్తున్న 150 స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 19వ తేదీన రాష్ట్ర మంత్రులు రైతు మేళా కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ, హార్టికల్చర్, పశుసంవర్ధక, మార్క్ ఫెడ్, ఫిషరీస్, నాబార్డ్, విజయ డైరీ, బ్యాంకర్స్, సహకార, వివిధ వ్యవసాయ టెక్నాలజీ సంస్థలు తదితర సంస్థలు మరియు శాఖలకు సంబంధించి 150 స్టాళ్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ స్టాళ్లలో ఆయా శాఖల ద్వారా రైతులకు ఉపయోగకరమైన పరికరాలను, నమూనాలను మరియు లైవ్ స్టాకులను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. 19వ తేదీన ప్రారంభమై 22వ తారీకు వరకు కొనసాగనున్న ఈ రైతు మేళాలో ప్రతిరోజు 3000 నుండి 5000 మంది రైతులు సందర్శిస్తారని అందుకు అవసరమైన అన్ని ఏర్పట్టను చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా రాష్ట్ర మంత్రులచే



రైతు మేళాను ప్రారంభించడానికి అవసరమైన ఏర్పాట్లను కూడా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపారని, జిల్లా ఉద్యానవన అధికారి సువర్ణ, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కొండల్ రెడ్డి, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ మేనేజర్ శ్రీకాంత్, ఆర్ అండ్ బి, సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు రవికుమార్, భూపాల్, తిరుపతి నాయక్ ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో నిండిన బగలాముఖీ క్షేత్రం

## పబ్బా రమేష్ అన్నదానం



శివ్వంపేట మార్చి 18 జనంసాక్షి : శక్తిపీఠాల ప్రముఖమైన శక్తిపీఠంగా విరాజిల్లుతున్న శివ్వంపేట శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో అమావాస్య పర్వ ధినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ట్రస్ట్ చైర్మన్, అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో బగలాముఖీ అమ్మవారికి మహాపూజలు వైభవోపేతంగా జరిగాయి. ఈ సందర్భంగా బగలాముఖీ అమ్మవారిని పసుపు వర్ణ పుష్పాలు, పీత వస్త్రాలతో విశేషంగా అలంకరించి, అమ్మవారికి విశేషమైన పసుపు, పసుపు కొమ్ములతో హరిద్రార్చన నిర్వహించి, రుద్రాయామల, శ్రీసూక్త, దేవిసూక్త, బగలా అష్టోత్తర నామార్చనలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకం, మంత్రపుష్పం కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించి, ఐదు రకాల ఫలాలతో అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అంతకుముందు శక్తిపీఠం యాగశాలలో అమ్మవారికి మహామంత్ర యాగం వైభవంగా చేపట్టారు. ఈ అమావాస్య కు ఉబయ తెలుగురాష్ట్రాల నుండే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర, ఢిల్లీ రాష్ట్రాల నుండి వచ్చిన అమ్మవారి భక్తులతో శ్రీబగలాముఖీ శక్తిపీఠం నిండిపోయింది. అమ్మవారి ప్రత్యేక పూజలలో బగలాముఖీ శక్తిపీఠం స్థలదాతలు పబ్బా రమేష్ గుప్తా - స్వరూప దంపతులు, తాజా మాజీ జడ్పీటీసీ పబ్బా మహేశ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

**పబ్బా వంశం అన్నదానం**

అమావాస్య పర్వ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం అమ్మవారి దర్శనం కోసం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులందరికి దివంగత పబ్బా రామమ్మ, అంజయ్య దంపతుల స్మారకార్థంగా స్థలదాతలైన పబ్బా రమేష్ గుప్తా - స్వరూప, పబ్బా మహేశ్ గుప్తా- స్వాతి దంపతులు అన్నదానం నిర్వహించారు.

# ఆవుల అక్రమ రవాణా

## నర్సాపూర్ లో అడ్డుకున్న హిందూ ధార్మిక సంఘాల ప్రతినిదులు

## ముడు లారీలు సీజ్ చేసిన పొలీసులు

జనం సాక్షి మార్చి 18 నర్సాపూర్
ఆవులను అక్రమంగా తరలిస్తున్న మూడు లారీలను పోలీసులు సీజ్ చేశారు ఈ ఘటన మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణంలో బుధవారం ఉదయం 3 లారీలలో దాదాపు 100 వరకు ఆవులు తరలిస్తున్నారన్న సమాచారం రావడంతో హిందూ ధార్మిక సంస్థ ప్రతినిధులు స్థానిక అంబేద్కర్ చౌరస్తా కు చేరుకొని లారీలను ఆపే ప్రయత్నం చేశారు వారిని చూసి లారీ డ్రైవర్లు పారిపోయేందుకు ప్రయత్నించగా వెంబడి ంచి పట్టుకున్నారు స్థానిక పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకొని మూడు లారీలను సీజ్ చేశారు తరలిస్తున్న క్రమంలో లారీలోని పలు ఆవులు చనిపోయినట్లు గుర్తించారు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.





# పకడ్బందీగా ఓటరు జాబితా

## జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 18 (జనం సాక్షి): పకడ్బందీగా ఓటరు జాబితా సవరణ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అదనం కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణలో ఎలాంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా మ్యాపింగ్ ప్రక్రియను సమగ్రంగా నిర్వహించాలని అన్నారు. సూపర్వైజర్లు, ఏఈఆర్ఓలు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటిస్తూ ప్రక్రియను పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు తహసిల్దారులు అధికారులు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



# తూప్రాన్ టై బజార్ వేలం

**- రూ. 43.35 లక్షలకు దక్కించుకున్న మనుమరోల్ల నాగరాజు**

తూప్రాన్ మార్చి 18 (జనం సాక్షి): తూప్రాన్ టై బజార్ వేలం బుధవారం ఉదయం 11.00 గంటలకు నిర్వహించినట్లు సూపర్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి తెలిపారు. మున్సిపల్ కార్యాలయం 2026-27 ఆర్థిక సంవత్సరానికి తై బజార్ వేలమునకు గాను రెండు డీడీ లు రాగా గత ఆర్థిక సంవత్సరం రూ.36, 20,000/- లకు ఉన్నందున అట్టి మొత్తానికి 10% పెరుగుదల కలు పుకొని రూ. 39,82,000/- ల రూపాయలతో వేలం పాట ప్రారంభించగ వేలం లో ఇద్దరు వ్యక్తులు అనగా 1. తుమ్మల గణేష్, 2. మన్మరొల్ల నాగరాజు లు పాల్గొ న్నారని తెలిపారు. ఇందులో అత్యధికంగా మన్మరొల్ల నాగరాజు, నివాసం తూప్రాన్ రూ. 43,35,000లకు అధిక వేలం పాట పాడి వేలమున కైవసం చేసుకున్నారని తెలిపారు. అనంతరం పశువుల సంత వేలమునకు గాను ఒక్క సభ్యుడు మాత్రమే డీడీ సమర్పించినందున సంత బహిరంగ వేలాన్ని వాయిదా వేస్తూ తిరిగి 25న బుధవారం రోజు 11.00 గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# సాటి పత్రికా మిత్రునికి ఆర్థిక సాయం



మిడ్జిల్, మార్చి 18 (జనం సాక్షి)
మండలంలోని వెలుగోముల గ్రామానికి చెందిన సత్యం గౌడ్ ఆంధ్రప్రభ రిపోర్టర్ గా పని చేస్తున్నారు. ఇటీవల ఆయన మాతృమూర్తి మరణించడంతో సాటి విలేకరులు సంతాపం తెలియజేస్తూ బుధవారం సత్యం గౌడ్ కు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే మండల అధ్యక్షుడు మహేష్ కుమార్ మాట్లాడుతూ. సాటి వారికి సహాయం చేయడం అట్లా హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రతి ఒక్కరు అవలంబించి సాటివారికి ఆపదలో ఆదుకున్నట్లయితే ఆర్థికంగా నిలబడతారని సూచించారు ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జె (ఐ జేయు).మండల ఉపాధ్యక్షుడు భీమ్ రాజు. శ్రీనివాసులు. శ్రీను నాయక్. మల్లేష్. బాల నారాయణ. వరుణ్ రాజ్. శ్రీనివాసులు. ల తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు రంజాన్ తోఫాల పంపిణి

అడ్డాకుల మార్చ్ 18, (జనం సాక్షి) : మండల కేంద్రంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఆదేశానుసారంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఇచ్చే రంజాన్ తోఫాలను బుధవారం మండల తహసిల్దార్ కార్యాలయం లో అధికారులు, నాయకులు కలిసి ముస్లిం సోదర, సోదరిమణులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శేఖర్, డిప్యూటీ తహసీల్దార్ ఖలీల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట శ్రీహరి, వివిధ గ్రామాల సర్పంచులు, నాగిరెడ్డి, కొండ జగదీశ్వర్, షఫీ తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక కార్యకర్త డాక్టర్ నూకల శంకర్ బాబుకు ఉగాది పురస్కారం

లింగాల మార్చ్,18(జనం సాక్షి)
మారుమూల గిరిజన ప్రాంతమైన నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలంలోని ఏజెన్సీ గ్రామమైన ధారారం కు చెందిన సామాజిక కార్యకర్త డాక్టర్ నూకల శంకర్ బాబు ఉగాది పురస్కారాన్ని అందుకున్నారు.సొంత నిధులతో ఎటువంటి లాభాపేక్ష చేయకుండా సామాజిక సేవా దృక్పథంతో విశిష్ట సేవలు అందిస్తూ రాష్ట్ర జాతీయ స్థాయిలో పురస్కారాలు సత్కారాల అందుకుంటూ అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్న డాక్టర్ నూకల శంకర్ బాబు సేవలను గుర్తించిన మయూరి ఆర్ట్స్ మంగళవారం రవీంద్ర భారతి లో జరిగిన కార్యక్రమంలో మెంబర్ ఆఫ్ ద ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ దువ్వాడ శ్రీనివాస్, బిగ్బాస్ ఫేమ్, కంచిపురం గోకుల్ సిల్క్స్ మేనేజింగ్ డైరెక్టర్ దువ్వాడ మాధురి, ఇండియా చీఫ్ కోఆర్డినేటర్ ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ ది రికార్డ్ డాక్టర్ బింగి నరేందర్ గౌడ్ లు



ఉగాది పురస్కారం నంది ప్రతిమ జ్ఞాపికను,ప్రశంస పత్రాన్ని అందజేసి సత్కరించారు. తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రాజమన్నమ్మ ఫౌండేషన్ పేరిట సేవా కార్యక్రమాలను గత 26 ఏళ్లుగా వివిధ రూపాలలో క్షేత్రస్థాయిలో సామాజిక కార్యకర్త శంకర్ బాబు అందజేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి పలు సంస్థలు రాష్ట్ర జాతీయ స్థాయిలో పురాస్కారాలు సత్కారాలను అందజేయడం విశేషం.2017 లో తమిళనాడు రాష్ట్రంలోని గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ నుంచి శంకర్ బాబు డాక్టరేట్ పురస్కారాన్ని అందుకున్నారు. అదేవిధంగా 2023 జూలై నెలలో హైదరాబాదులోని చిక్కడపల్లి త్యాగరాయ గాన సభలో స్థానం అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా రెండవసారి డాక్టరేట్ ను ఢిల్లీలోని హ్యూమన్ థెలాజికల్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ అందుకొని అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఉగాది పురస్కారాన్ని పొందడం తన బాధ్యతను మరింత పెంచిందని రాబోయే కాలంలో సేవా కార్యక్రమాలను విస్తృతపరిచి ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. శంకర్ బాబుకు ఉగాది పురస్కారం అందుకోవడం పట్ల వాసవి క్లబ్ మండల అధ్యక్షుడు చెవ్వ బాలరాజు,మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు హర్ష వ్యక్తం చేస్తూ అభినందించారు.

# కల్వకుర్తిలో రంజాన్ కిట్‌లు పంపిణి చేసిన మున్సిపల్ చైర్ పర్సన్

కల్వకుర్తిరూరల్,మార్చ్ 18,(జనంసాక్షి): రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని పురస్కరించుకొని కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఆయా వార్డుల ముస్లింలకు కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ రంజాన్ కిట్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పండగలు సంతోషంగా జరుపుకోవాలని ఉద్దేశంతో సొంతంగా ఆరు రకాల వస్తువులతో పాటు బియ్యాన్ని పంపిణి చేసినట్లు తెలిపారు. దాదాపు 1000 మంది ముస్లిం సోదరులకు రంజాన్ కిట్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు హన్మనాయక్, పుట్ట రాజశేఖర్, కోడల గణేష్, చిత్తారి శ్రీనివాసులు, షేక్ ఎజాస్, కుడుముల చంద్రకాంత్ రెడ్డి, రమాకాంత్ రెడ్డి,మాక్బుల్, మబ్బు రామరాజు, కొల్లూరి రాజేష్ కుమార్, మాజీ కౌన్సిలర్లు గోరటి శ్రీనివాసులు, చిన్న, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు జమ్ముల శ్రీకాంత్ సంతు



యాదవ్ పార్షపాకుల శేఖర్,రావుల కేశవులు రేష్మ బేగం రెహానా బేగం , కుమార్, పడకంటి వెంకటేష్,దున్న సురేష్ నరేందర్ నవీన్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## మద్యంతాగివాహనం నడిపితే జైలు శిక్ష : ఎస్సై

కల్వకుర్తిరూరలు,మార్చి 18,(జనంసాక్షి):- మద్యం సేవించి వాహనం నడుపు పోలీస ులకు పట్టిబడిన వ్యక్తికి న్యాయస్థానం రెండు రోజుల జైలు శిక్ష,వంద రూపాయల జరిమానా విధించినట్లు ఎస్సై మాధవరెడ్డి తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు పేర్కొన్నారు, మరో వ్యక్తికి 1400 రూపాయలు జరిమానా విధించినట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపి తమ కుటుం బాలకు దూరం కావద్దని, మద్యానికి బానిస అవుతూ వారి జీవితాన్ని నాశనంచేసు కోవద్దు అని కోరారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టివేత

రేవల్లి, మార్చి 19 (జనంసాక్షి)
అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను రేవల్లి మండల పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేసిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. బండరావిపాకుల గ్రామానికి చెందిన పూర్ణకంటి రాములు తండ్రి పెద్ద ఎల్లయ్య, మంగళవారం రాత్రి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా పాత బండ రావిపాకుల గ్రామం నుండి ఇసుకను అక్రమ ంగా కొత్త బండరావిపాకుల గ్రామా నికి తన ట్రాక్టర్ లో తీసుకెళ్తుండగా, అతని దగ్గర ఎలాంటి అనుమతి పత్రాలు లేకపో వడంతో కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

# రైతు భరోసా ఒకే విడతలో జమ చేయాలి

మఖ్తల్, మార్చి 18 (జనంసాక్షి)
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యాసంగి రైతు భరోసా ఒకే విడతలో రైతుల ఖాతాలలో జమ చేయాలని సామాజిక కార్యకర్త హెచ్.నర్సింహా డిమాండ్ చేశారు. బిజ్వార్ లో రైతులతో కలిసి వరి పైరుకు చివరి విడత యూరియా వేస్తున్న రైతు పొలం దగ్గరకు వెళ్లి ఎకరాకు ఎంత పెట్టుబడి అవుతుందో తెలుసుకున్నారు. ప్రతి పంటకు విత్తనాలు నాటిన నుండి పంట పండే వరకు సుమారుగా ఒక ఎకరాకు 25 వేల నుండి 30 వేల పెట్టుబడి అవుతుందని రైతులు తెలిపారు అని అన్నారు.యాసంగి సీజన్ లో కీరదోసకాయ, పెసళ్ళు, అలసందలు పంటలు పూర్తి అయ్యాయి అని, వరి, మొక్కజొన్న పొట్టుకొచ్చిందని నెల రోజులు అయితే ఈ పంటలు కూడా కోత కోస్తారని చెప్పారు. ప్రభుత్వం విత్తనాలు వేసేటప్పుడు ఇచ్చే రైతు భరోసా పంటలు కోసేటప్పుడు ఇవ్వడం సరి అయినది కాదు అని అన్నారు. ఇప్పటికైనా రైతుల కోసం ఆర్బీఐ దగ్గర తెచ్చిన 9000కోట్ల



రైతు భరోసా నిధులు ఒకే విడతలో ఈ నెల 22తేదీన రైతుల ఖాతాలలో జమ చేయాలని విజ్ఞప్తి చేశారు. చాలా మంది రైతులు భూములను కుటుంబ సభ్యుల పేర్ల మీద మార్పించారు, కొంత మంది రైతులు భూములు కొన్నారు అటువంటి వారికి పట్టాదారు పాస్ బుక్ వెంటనే ఇవ్వాలని అన్నారు. ఈ పాస్ బుక్ లు లేక రైతులు రైతు భరోసా కు దరఖాస్తు చేయలేకపోతున్నారని తెలిపారు. వచ్చే ఖరీఫ్ సీజన్ లో అయిన సకాలంలో రైతు భరోసా డబ్బులు జమ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు రమేష్,ఆంజనేయులు, గుడిసె రామాంజనేయులు పాల్గొన్నారు.

## పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి సర్పంచ్ విజయ రవి నాయక్

ఖిల్లా ఘనపురం, 18, మార్చ్ (జనం సాక్షి): ఖిల్లా ఘనపురం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చెప్పట్టిన ప్రజా పాలనా ప్రగతి 99 రోజుల జన అవసలా పరుశుధ్య కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలో ని వసురం తండా గ్రామంలో బుధవారం స్థానిక సర్పంచ్ విజయ రవి నాయక్ గ్రామస్థులతో



కలసి పరిసర ప్రాంతాలను చీపురుతో ఉడవడం జరిగింది అనంతరం సర్పంచ్ గ్రామస్థులతో మాట్లాడుతూ ప్రతి ఇంటి చుట్టూముట్టు చేత్త చెదారం లేకుండా చూసుకోవాలని అన్నారు, మురుగు నీరు ఉన్న ప్రాంతం లో ఎప్పటికప్పుడు బ్లీచింగ్ సున్నం వెయ్యాలని ఇంట్లో ఉండే చెత్తను పరుశుధ్య కార్మికుల చెత్త బండి లోనే వెయ్యాలని సూచించారు. ప్రజా పాలనా ప్రగతి 99 రోజుల ప్రణాళిక కార్యక్రమం లో ప్రతి ఒక్కరు పాల్గొని గ్రామ స్వచ్ఛతకు అందరు బాధ్యతగా వ్యవహారించాలని తెలిపారు.

# తండ్రి మరణించినపరీక్షకు హాజరైన విద్యార్థి

మల్దకల్ మార్చి18 (జనంసాక్షి)
జోగులాంబ గద్వాల జిల్లా కేటి దొడ్డి మండలం గంగనపల్లి గ్రామానికి చెందిన సదానందనంచారి రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.అయినప్పటికీ మృతుడుకుమారుడు సాయి విష్ణు పదో తరగతి చదువుతూ బుధవారము హిందీ పరీక్షకు హాజరయ్యారు.తీవ్ర విషాదం లోని విద్యార్థి చూపిన ధైర్యం అందరిని కదిలించింది. పాతపాలెంజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో పరీక్ష రాసిన సాయి విష్ణును ఉపాధ్యాయులు స్థానికులు పరామర్శించారు.



## దళితవాడలో సిసిరోడ్డు పనులు ప్రారంభం



రాజాపూర్, మార్చి 18(జనంసాక్షి) : రంగారెడ్డి గూడ గ్రామంలో దళితవాడలో డీకే అరుణమ్మ ఎంపీ నిధులతో సర్పంచ్ కాటేపాగ రేవతి ఆనంద్ ఆధ్వర్యంలో సిసి రోడ్డుని ప్రారంభించిన బిజెపి నాయకుడు ముచ్చర్లపల్లి జనార్దన్ రెడ్డి . ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షులు ఆనంద్, పంచాయతీ కార్యదర్శి కేశవులు , వార్డు సభ్యులు మహేష్ , సువర్ణ పోచయ్య , నరేష్ , చిన్న నర్సింహులు, కృష్ణయ్య , ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస్, తదిరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మీ చెక్కులు, రంజాన్ తోఫా పంపిణీ

రాజాపూర్, మార్చి 18(జనంసాక్షి) : మండల కేంద్రంలో బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మీ చెక్కులు, మైనార్టీలకు రంజాన్ పండుగ తోఫాను పంపిణీ కార్యక్రమంలో తహశీల్దార్ రాధాకృష్ణ కళ్యాణలక్ష్మీ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. కాంగ్రెస్ నాయకురాలు శశికళా రెడ్డి ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామకృష్ణ, మండల కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## ఓటర్ల జాబితా సవరణకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్, మార్చి 18 (జనం సాక్షి):

ఓటర్ల జాబితా సవరణలో భాగంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం లో రాజకీయ పార్టీల నాయ కులు , అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ... ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణలో ఎలాంటి పొర పాట్లు చోటు చేసుకోకుండా మ్యాపింగ్ ప్రక్రియను సమగ్రంగా నిర్వహించాలని అన్నారు. సూపర్వైజర్లు, ఏఈఆర్ఓలు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటిస్తూ ప్రక్రియను పర్యవేక్షించాలని సూచించారు. ఒకే వ్యక్తి పేరుతో రెండు చోట్ల ఓటు నమోదు కాకుండా జాబితాను జాగ్రత్తగా పరిశీలించాలని తెలిపారు. రాజకీయ పార్టీల ద్వారా బూత్ లెవల్ ఏజెంట్లను నియమించడంతో పాటు బీఎల్ఓలకు ఐడీ కార్డులు తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. మరణించిన ఓటర్ల వివరాలు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీస్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను ఎలాంటి లోపాలు లేకుండా సమర్థవంతంగా పూర్తి చేయాలన్నారు. సవరణ ప్రక్రియలో మంచి పురోగతి సాధించాలని డీఎస్ఈ పెండింగ్ అంశాలను త్వరగా పరిష్కరించాలని తహసీల్దార్లను ఆదేశిం చారు. జిల్లాలో మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు సూపర్వైజర్లు, బీఎల్ఓలు సమన్వయంతో పనిచేయాలని, మండల స్థాయి అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, రాజకీయ పార్టీల నాయకులు..ఆర్డీఓలు, జయ చంద్ర రెడ్డి,రమాదేవి, తహసిధర్స్ , ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ కాంగ్రెస్ యూత్ సెల్ అధ్యక్షులుగా ఎండి.మోసిన్, ఆత్మ కమిటీ చైర్మన్ వై. ప్రభు

కొండాపూర్ మార్చ్ 18 జనం సాక్షి మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ యూత్ సెల్ అధ్యక్షుడిగా మల్కాపూర్ గ్రామానికి చెందిన ఎండి మోసిన్,ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు, ఆత్మ కమిటీ చైర్మన్ వై. ప్రభు మాట్లాడుతూ. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తెలంగాణ ఇన్ఫ్రా స్ట్రక్చర్ ఇండస్ట్రియల్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, ఆదేశాల మేరకు మైనార్టీల హక్కులు, అభివృద్ధి కోసం కృషి చేసే నాయకత్వం అవసరమని, ఆ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తారనే నమ్మకంతో మోసిన్‌ను ఎంపిక చేసినట్లు తెలిపారు. నూతన అధ్యక్షుడు ఎండి మోసిన్ మాట్లాడుతూ.ముస్లిం సహా అన్ని మైనార్టీ వర్గాల సమస్యలను పార్టీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం పోరాడుతానని, యువతను ఏకతాటిపైకి తీసుకువచ్చి మైనార్టీల అభ్యున్నతికి పనిచేస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఇచ్చిన నిర్మల జగ్గారెడ్డికి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ వై.ప్రభు, సర్పంచ్ అనిల్,ఉప సర్పంచ్ ప్రవీణ్,సొసైటీ మాజీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి,మాజీ ఎంపీటీసీలు నరసింహారెడ్డి,శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రశాంత్ గౌడ్, వార్డు మెంబర్ లు గ్రామ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు, పార్టీ నాయకులు మోహన్, తదితరులు పాల్గొన్నారు.



## ఉమ్మడి జిల్లాలో 68 ర్యాంకుతో నవోదయ సీటు పొందిన కృతిక్

చిన్నశంకరంపేట మార్చ్ 18 (జనం సాక్షి)

ఉమ్మడి మెదక్ చిన్నశంకరంపేట మండలం చందంపేట గ్రామానికి చెందిన రెడ్డబోయిన నర్సింలు-మంజుల కుమారుడు కృతిక్ క్రేందీయ నవోదయ వర్గల్ పాఠశాలకు ఆరో తరగతి ప్రవేశ పరీక్ష వ్రాయగా 68 ర్యాంకుతో 38 సీటుతో సత్తా చాటాడు.

చిన్న శంకరం పేట మండలంలో బాలుడికి 8 సీట్లు ఉండగా బాలికలకు 8 సీట్లు ఉండగా బాలుర విభాగంలో చందంపేట గ్రామం నుంచి నవోదయ కు ఎంపికైన తొలి విద్యార్థిగా రికార్డ్ సృష్టించాడు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ శ్రీలత స్వామి మాజీ ఎంపీటీసీ ఉప్పలపు శివకుమార్ తో పాటు ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందించారు.





## మున్సిపల్ కౌన్సిలర్ ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు

### పాల్గొన్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతా సాయినాథ్

సదాశివపేట మార్చి 18(జనం సాక్షి)

పట్టణంలోని 6వ వార్డు కృష్ణానగర్ కాలనీలో బుధవారం వార్డు కౌన్సిలర్ నాగుల మానెమ్మ, బీఆర్ఎస్ నాయకులు నాగుల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులకు సోదరీమణులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఇఫ్తార్ -ఈ- దావత్ లో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింత సాయినాథ్ పాల్గొని ఉపవాస దీక్షలు ఆచరిస్తున్న ముస్లిం సోదరులకు పండ్లు-పానీయాలు అందించారు. ప్రజలంతా కులమతాలకతీతంగా పండుగ వాతావరణం లో గడపడం రంజాన్ మాసంతోనే సాధ్యమవుతుందన్నారు. పెద్దల పట్ల గౌరవం, తల్లిదండ్రులు, గురువుల పట్ల భక్తి, సమాజం పై శ్రద్ధ అల్లాహ్ చూపిన మార్గాలని చింత సాయినాథ్ పేర్కొన్నారు. 6వ వార్డ్ కౌన్సిలర్ నాగుల మణెమ్మ, బీఆర్ఎస్ నాయకులు నాగుల విజయకుమార్ అనునిత్యం ప్రజల్లో ఉంటూ వారి బాగోగులను చూస్తూ వార్డు అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని చింత సాయినాథ్ తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిలర్ లు కొత్తగొల్ల సోమశేఖర్,నాసిర్,ఖలీమ్ పటేల్,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి,మైనార్టీ నాయకులు అక్బర్ హుస్సేన్,జలీల్, నసీరుద్దీన్,నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొదటి రోజు ప్రశాంతంగా ముగిసిన సెకండ్ లాంగ్వేజ్ హిందీ పరీక్ష

### జిల్లా విద్యాశాఖ అధికారి విజయ



మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 18 (జనం సాక్షి): పదవతరగతి సెకండ్ లాంగ్వేజ్ హిందీ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని జిల్లా విద్యాధికారి విజయ తెలిపారు. బుధవారం హవేలీఘనాపూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సర్జన, బూరుగుపల్లి, కొల్చారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పాపన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి విజయ పరిశీలించారు. పదవ తరగతి పరీక్షలపై జిల్లా విద్యాశాఖ అధికారి విజయ మాట్లాడుతూ జిల్లాలో పదవ తరగతి సెకండ్ లాంగ్వేజ్ తెలుగు పరీక్ష ప్రశాంతంగా నిర్వహించినట్లు తెలిపారు. రెగ్యులర్ 11,239 విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 11,221 మంది విద్యార్థులు మాత్రమే హాజరు అయ్యారని 18 మంది విద్యార్థులు గై హాజరు. అయ్యారని తెలిపారు. 99.83% గా నమోదు అయిందన్నారు. జిల్లాలో 14 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 26 పరీక్షా కేంద్రాలను సందర్శించారని ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు జరగలేదని తెలిపారు. విద్యార్థులు ఒక పరీక్షకు మరొక పరీక్షకు మధ్య ఉన్నటువంటి రోజులలో పాఠశాలకు విధిగా హాజరై తదుపరి పరీక్షకు సిద్ధం కావాలని, ఉపాధ్యాయుల సలహాలు పర్యవేక్షణలో ఉత్తమ మార్కుల సాధనకు కృషి చేయాలని తెలిపారు.

## దాతల సహాయం కోసం వేడుకుంటున్న ఓ కన్నపేగు

### జన్యుపరమైన వ్యాధితో అపన్న హస్తం కోసం ఎదురుచూపు

చేర్యాల (జనంసాక్షి) మార్చి 18 : కోతి రమ్య వయస్సు 25 సంవత్సరాలు గ్రామం ఆకునూరు,మండలం చేర్యాల, జిల్లా సిద్దిపేట జీవితం ఇప్పుడు చాలా కష్టమైన పరిస్థితిలో ఉంది. ఇప్పటికే ఆమె తండ్రి కోతి ఆనందం జన్యుపరమైన వ్యాధితో మరణించారు. ఆ తరువాత ఆమెకు అండగా ఉండాల్సిన సొంత అన్న రాజు (26) కూడా అదే వ్యాధితో కన్నుమూశారు. ఇంత చిన్న వయస్సులోనే తండ్రి, అన్నను కోల్పోయిన రమ్య జీవితంలో ఎంతో బాధను చూసింది. అయినా కూడా ఆమె చిన్నప్పటి నుంచి చదువులో, ఆటలలో చురుకుగా ఉండే అమ్మాయి. కానీ న్యూమోనియా వ్యాధి కారణంగా ఇంటర్మీడియట్ 2వ సంవత్సరం మధ్యలోనే తన చదువును ఆపివేయాల్సి వచ్చింది. ఇప్పుడు రమ్య కూడా అదే జన్యుపరమైన వ్యాధితో తీవ్రంగా బాధపడుతోంది. వెనుక ముందు చూసుకునే వారు ఎవరూ లేని పరిస్థితి. ఆమె తల్లి శ్యామల ఎంతో బాధతో తన కూతురిని కాపాడుకోవాలని ప్రయత్నిస్తున్నారు. కానీ ఆర్థిక పరిస్థితి లేక హాస్పిటల్‌కు తీసుకెళ్లడం కూడా చాలా కష్టంగా మారింది. ఒక తల్లి తన కూతురిని కాపాడుకోవడానికి ప్రభుత్వ సహాయం, తోటి మనసున్న వ్యక్తుల సహాయం కోసం ఎదురుచూస్తోంది. దయచేసి మీ వంతు సహాయం చేసి ఒక ప్రాణాన్ని కాపాడండి. మనుషుల్లో మానవత్వం ఇంకా మిగిలే ఉందని చూపెడదాం ఎవరైనా దాతలు రమ్య తల్లి శ్యామల ఫోన్ నవంబర్ 8106779672 కు సంప్రదించాలని వేడుకుంటున్నారు.





## అభివృద్ధి నా ధ్యేయం

### గ్రామ సర్పంచ్ రమావత్ కమిలి మోహన్ సింగ్



కొల్చారం, మార్చ్ 18, (మనం సాక్షి): కొల్చారం మండలంలోని సీతారాం తండాలో గ్రామ సర్పంచ్ రమావత్ కమిలి మోహన్ సింగ్ ఉపసర్పంచ్ మలవత్ సునీత శివ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. పారిశు ద్ధ్య పనులు తాగునీటి సమస్యలపై వీధిలైట్లు గ్రామసభలో చర్చించుకోవడం జరిగిందని తెలిపారు. ఉపాధి హామీ పథకం పనులు ప్రారంభించుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# రైతు భరోసా దరఖాస్తుల స్వీకరణ



**కోహెడ మార్చి 18 (జనంసాక్షి) :** మండలంలోని తంగళ్ళపల్లి రైతువేదిక లో యాసంగి 2026 సీజన్‌కు నూతన రైతు భరోసా దరఖాస్తులను వ్యవసాయ విస్తరణ అధికారి శివ కుమార్ స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా పథకం కింద కొత్తగా అర్హత పొందిన రైతులు ధరఖాస్తులు ఆయన అందజేయాలని అన్నారు. 28 ఫిబ్రవరి 2026 నాటికి కొత్తగా పట్టా పాస్ బుక్ పొందిన వారు మాత్రమే దరఖాస్తు చేయాలి.గతంలో రైతు భరోసా పొందుతున్న వారు మళ్ళీ దరఖాస్తు చేయనవసరం లేదని తెలిపారు. అప్లికేషన్ ఫామ్ తో పాటుగా పట్టాదారు పాస్ పుస్తకం,ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ పుస్తకం ఈ నెల 25 లోపు తప్పనిసరిగా అందజేయాలన్నారు. గడువు ముగిసిన తర్వాత వచ్చే దరఖాస్తులు పరిశీలించబడవని ఆయన తెలిపారు.

# ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఉగాది సంబరాలు



**నాగర్ కర్నూల్, మార్చి 18 (జనంసాక్షి) :**నాగర్ కర్నూల్ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు పరాభవ సంవత్సర ఉగాది పండుగను ఘనంగా జరుపుకున్నారు. తెలుగువారి నూతన సంవత్సర ప్రారంభాన్ని పురస్కరించుకుని, అధ్యాపకుల సమక్షంలో ఉగాది వేడుకలను ఆనందోత్సాహాలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగాది సంప్రదాయాన్ని ప్రతిబింబించే విధంగా ప్రాంగణాన్ని అందంగా అలంకరించారు. సహజసిద్ధంగా ఉగాది పచ్చడి తయారు చేసి, పండుగ ప్రత్యేకతను విద్యార్థులు అనుభవించారు. ఈ కార్యక్రమాన్ని తెలుగు విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. వేడుకల సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని సందడి చేశారు. సంప్రదాయ వేషధారణలో పాల్గొని ఉగాది పండుగను మరింత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మదన్ మోహన్, ఏవో మొహమ్మద్ ఇర్ఫాన్, అధ్యాపకులు అంజయ్య, వనిత, ఉమాదేవి, కోదండరాములు, రామకృష్ణ, దశరథం, ముజఫర్, రాఘవేందర్, నరేష్, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# ఉగాదితో ప్రజల జీవితాల్లో వసంతం వెల్లివిరియాలి

## బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నామాజీ



**నారాయణపేట మార్చి 18 (జనంసాక్షి):** ఉగాది పండుగ ప్రజల జీవితాల్లో వసంతం వెల్లివిరియాలి అని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ కోరుతూ ప్రజలకు పరాభవ నామ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. నారాయణపేట జిల్లా ప్రజల కు, ప్రభుత్వ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ ఉగాది పండు గను ప్రజలంతా ఉత్సా హంగా,ఆనందంగా జరుపు కోవాలని, అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాం క్షించారు.జీవితంలో తీపి, చేదు, కష్టాలు, సుఖాలు సహజమని,వాటిని సమా నంగా స్వీకరించి ముందుకు సాగాలని సూచించారు. కుటుంబ సభ్యులు,బంధు మిత్రులతో కలిసి ఉగాది పండుగను ఆనందంగా జరు పుకోవాలని కోరారు.ప్రపంచ మానవాళికి అన్నం పెట్టే రైతన్నలకు పాడిపంటలు సమృద్ధిగా పండాలని, సిరి సంపదలతోసుఖసంతోషాలతో ఉండాలనిఆకాంక్షించారు.జిల్లా ప్రజలు శాంతి భద్రత లను పాటిస్తూ పండుగను సంతోషంగా జరుపుకోవా లని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ తరఫున తగిన బందోబస్తు ఏర్పాటు చేయబడిందని ఎస్పీ తెలిపారు.

# జిల్లా ప్రజలకు ఎస్పీ వినీత్ ఉగాది పండగ శుభాకాంక్షలు



**నారాయణపేట జిల్లా బ్యూరో మార్చి18(జనంసాక్షి) :** ఉగాది పండుగ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జిల్లా ప్రజలకు ఒక ప్రకటనలో శు భాకాంక్షలు తెలిపారు. నారాయణపేట జిల్లా ప్రజల కు, ప్రభుత్వ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ ఉగాది పండు గను ప్రజలంతా ఉత్సా హంగా, ఆనందంగా జరుపు కోవాలని, అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాం క్షించారు.జీవితంలో తీపి, చేదు, కష్టాలు, సుఖాలు సహజమని, వాటిని సమా నంగా స్వీకరించి ముందుకు సాగాలని సూచించారు. కుటుంబ సభ్యులు, బంధు మిత్రులతో కలిసి ఉగాది పండుగను ఆనందంగా జరు పుకోవాలని కోరారు.ప్రపంచ మానవాళికి అన్నం పెట్టే రైతన్నలకు పాడిపంటలు సమృద్ధిగా పండాలని, సిరి సంపదలతో సుఖసంతోషాలతో ఉండాలనిఆకాంక్షించారు.జిల్లా ప్రజలు శాంతి భద్రత లను పాటిస్తూ పండుగను సంతోషంగా జరుపుకోవా లని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ తరఫున తగిన బందోబస్తు ఏర్పాటు చేయబడిందని ఎస్పీ తెలిపారు.

# శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

## దేవాలయ చైర్మన్ గోనెల నరేందర్



**జడ్చర్ల, మార్చి 18 (జనంసాక్షి):** శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకుని కావేరమ్మపేట శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవాలయ చైర్మన్ గోనెల నరేందర్ నియోజకవర్గ ప్రజలకు, భక్తులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడిలాగే మానవ జీవితంలో కూడా కష్టసుఖాలు సమానంగా ఉంటాయని, వాటన్నింటినీ ధైర్యంతో ఎదుర్కొని ప్రజలందరూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, రైతులు పాడిపంటలతో, వ్యాపారస్తులు లాభాల బాటలో పయనిస్తూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఉగాది పర్వదినం సందర్భంగా ఆలయంలో నిర్వహించే ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు.

# పిడుగు పాటుకు ఆవు మృతి



**మిడ్జిల్, మార్చి 18:( జనం సాక్షి) :** మండలంలోని అకాల వర్షానికి పిడుగు పడి ఆవు మృతి చదివిన సంఘటన వేముల గ్రామంలో చోటు చేసుకుంది. పాడి ఆవు మృతి చెందడంతో రైతు ఉపాధి కోల్పోయి అయోమాయస్థితిలో ఉన్నాడు. ప్రభుత్వం మృతి చెందిన ఆవుకు ఇన్సూరెన్స్ కల్పించడంతోపాటు కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. బెట్టరి రామకృష్ణ రైతు దాదాపు లక్ష రూపాయలు ఆవు మృతి చెంది ఉపాధి కోల్పోయాడని ప్రభుత్వం బెట్టరీ రామకృష్ణ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

# ఉమ్మడి జిల్లా ప్రజలకు మంత్రి శ్రీహరి, కలెక్టర్ ఉగాది శుభాకాంక్షలు





**నారాయణపేట జిల్లా బ్యూరో మార్చి 18(జనం సాక్షి) :** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రజలకు రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య, క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి,జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ 'శ్రీ పరాభవ' నామ ఉగాది పండుగ శుభా కాంక్షలు తెలిపారు. ఉగాది (చైత్ర శుద్ధ పాడ్యమి) తెలుగు వారి సాంప్రదాయ నూతన సంవత్సరాది, ఇది వసంత రుతువు ప్రారంభాన్ని కొత్త ఆశలను సూచిస్తుందని అన్నారు. బ్రహ్మదేవుడు సృష్టిని ప్రారంభించిన రోజుగా ప్రతీతి అని, షడ్రుచుల (6 రుచుల) ఉగాది పచ్చడి జీవితంలోని సుఖదుఃఖాలను సమానంగా స్వీకరించాలనే సందేశాన్ని ఇస్తుందనీ మంత్రి పేర్కొన్నా రు. ఉగాది మన వారసత్వ పు పండుగ అని ఆయన అభివర్ణించారు. పండుగలు, ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలు, కళలు జాతిని సజీవంగా నిలుపుతాయని తెలిపారు.ఈ ఉగాది రైతులకు, ప్రజలకు అన్ని రంగాల్లో శుభాలను చేకూర్చాలి అని మంత్రి ఆకాంక్షించారు. సమృద్ధిగా పంటలు పండి, ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని అభిలాషించారు. ప్రకృతితో మమేకమై, వ్యవసాయ ఉత్పత్తి సంబంధాల్లో పరస్పర సహకారం ప్రేమాభిమా నాలతో పాల్గొనే సబ్బండ వర్ణాలకు, ఉగాది గొప్ప పండగ అన్నారు. ప్రజల శ్రామిక సాంస్కృతిక జీవనంలో ఆది పండుగగా ఉగాదికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. రైతన్నల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధితో అనుబంధ రంగాలు, వృత్తులు బలపడి రాష్ట్రంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టమైందని తెలిపారు. జీవితం కష్టసుఖాల సమ్మేళనం, ఉగాది పచ్చడిలోని షడ్రుచుల మాదిరిగానే జీవితంలో ఎదురయ్యే కష్టసుఖాలను సమానంగా స్వీకరిస్తూ ముందుకు సాగాలన్నారు. శ్రీ పరాభవ నామ సంవత్సరంలో తెలంగాణతో పాటు, దేశం మరింత అభివృద్ధి సాధించాలి అని మంత్రి ఆకాంక్షించారు.

# ప్రయాణ ప్రాంగణంలో అమ్మాయిలను వేధిస్తున్న పోకిరీలు



**నాగర్‌కర్నూల్, మార్చి 18 (జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ జిల్లా బస్టాండ్ ఆవరణలో పోకిరీలు అమ్మాయిలను వేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆడపిల్లల పట్ల వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు అని మహిళా వేధింపులకు పాల్పడితే డయల్ 100, లేదా షిటీమ్ పోలీస్ 8712657676 కు ధైర్యంగా ఫిర్యాదు చేయాలి అని నాగర్ కర్నూల్ షి టీమ్ ఎస్ఐ రజిత తెలిపారు. ఈ కార్యక్రమంలో షి టీం ఎస్సై రజిత తో పాటు ఏఎస్ఐ రాజ్యలక్ష్మి కానిస్టేబుల్ వెంకటేష్ ఉన్నారు.

# నీటి సమస్యకి పరిష్కారం



**చిన్న శంకరంపేట్ మార్చ్ 18 (జనంసాక్షి) :** మండల కేంద్రంలో పదవ వార్డులో నీటి కొరత ఉన్నందున ఏమ దుర్గయ్య ఆధ్వర్యంలో బోరు వేసి నీటి ఎద్దడి సమస్యకు పరిష్కారం చూపించారు, సర్పంచి ఎలక్షన్లో భాగంగా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం వారికి హామీ నెరవేర్చడం సంతోషంగా ఉందన్నారు, రాజకీయంలో గెలుపోటములు సహజం, ప్రజలకు సేవ చేయడంలో ఎల్లప్పుడు నా వంతు కృషి చేస్తానని తెలిపారు, ఈ కార్యక్రమంలో లక్ష్మారెడ్డి వార్డు సభ్యులు రవి, మరియు గ్రామస్తులు జాల దాసు, నవీన్, రమేష్ పాల్గొన్నారు



## అంగన్వాడి కేంద్రంలో ఘనంగా ఉగాది వేడుకలు

**చేర్యాల మార్చి18, (జనంసాక్షి) :** తెలుగువారి నూతన సంవత్సరం ఉగాది పండుగ సందర్భంగా మండలంలోని వీరన్నపేట అంగన్వాడీ సెంటర్ 2లో నూతన సంవత్సరం శ్రీ పరాభవ నామ సంవత్సరంగా ముందస్తు ఉగాది పండుగను విద్యార్థుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి సెంటర్ టీచర్ తేలు అరుణ మాట్లాడుతూ ఉగాది తెలుగువారి ప్రధాన నూతన సంవత్సర పండుగ, చైత్ర శుద్ధ పాడ్యమి నాడు జరుపుకునే ఈ పండుగ, వసంత రుతువు ప్రారంభానికి, కొత్త ఆశలకు సంకేతం అని. మనిషి జీవితంలో అనుభవించే షట్ విధాల మేళవింపుతో షడ్రుచులతో ఉగాది పచ్చడి అని, ఈ ఉగాది పండుగ అందరి జీవితాలలో కొత్త వెలుగులు తీసుకురావాలని ఈ సందర్భంగా తెలిపారు.

## శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి మహోత్సవాలు జాతర



**చిన్నశంకరంపేట (జనంసాక్షి) :** నూతన సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా, మండలంలోని గజగట్ల పల్లి గ్రామంలోని శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఉత్సవాలు, నేటి నుండి 21వ తేదీ వరకు కొనసాగుతాయని, దేవాలయ కమిటీ తెలిపింది. 19న, గురువారం ఉదయం 8 గంటలకు శ్రీ భూదేవి వెంకటేశ్వర స్వామి అభిషేకం, అర్చన కార్యక్రమం, హనుమాన్ దేవాలయం వద్ద పంచాంగ శ్రవణం, శకట భూమనం. 21న, శుక్రవారం భూ సమేత వెంకటేశ్వర స్వామి అర్చన కార్యక్రమం, ఆరాధన, భగవత్ పుణ్యావచనం, రక్షాబంధనం, సంఘం అంకురార్పణ, ధ్వజస్తంభం, హనుమాన్ దేవాలయ స్వామి ఎదురు కోలు, వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం, గోత్ర పట్టణం, కన్యాదానం, మంగళహారతులు, ఒడిబియ్యం సమర్పణ, అన్నదాన కార్యక్రమం, సాయంకాలం వెంకటేశ్వర స్వామి సేవా కార్యక్రమాలు జరుగుతాయని దేవాలయ కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమాలకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు.

# ఆర్ఎంపీ వైద్యం వికటించి వ్యక్తి మృతి

### బాధిత కుటుంబానికి అండగా డా. సంతోష్ కుమార్

**చేర్యాల (జనంసాక్షి) మార్చి 18 :**



అవగాహన లేని వైద్యం ఆర్ఎంపీలు చేయకూడదని డిసిసి చైర్మన్ డాక్టర్ సంతోష్ కుమార్ తెలిపారు. జనగామ పట్టణంలోని జిల్లాలోని సంజయ్ నగర్ ప్రాంతానికి చెందిన వ్యక్తి స్థానిక ఆర్ఎంపి వైద్యం వికటించి మృతి చెందిన కుటుంబానికి డిసిసి డాక్టర్ సెల్ అధ్యక్షులు డాక్టర్ సంతోష్ కుమార్ రూ. 5000 ఆర్థిక సహాయం అందజేశారు.

ఈ సందర్భంగా డాక్టర్ సంతోష్ మాట్లాడుతూ.. ఆర్ఎంపీ డాక్టర్లు ప్రథమ చికిత్స చేయాలి తప్ప ఎలలాంటి వైద్యం చేయకూడదని, వచ్చిరాని వైద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటలాడకూడదని తెలిపారు. జనగామ పట్టణానికి చెందిన వ్యక్తి ఆర్.ఎం.పి ఇంజక్షన్ ఇవ్వడంతో ఒక నిండు ప్రాణం కోల్పోయారని, ఆర్ఎంపీల ప్రథమ కర్తవ్యం ప్రథమ చికిత్స చేసి రోగికి అవసరమైన వైద్య సూచనలు ఇవ్వాలి తప్ప తన సొంత ఆలోచనలతో వైద్యం చేయకూడదని తెలిపారు.

ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి డిసిసి డాక్టర్ సెల్ తరఫున ఐదు వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ డాక్టర్ సెల్ వైస్ చెర్మన్ సింగపాక కుమార్, డాక్టర్ సెల్ జనగామ జిల్లా కార్యదర్శి కందుకూరి హరీష్, కొడకండ్ల మండల ఇంచార్జి ఉప్పుల అనిల్ కుమార్, దేవరుప్పుల మండల ఇంచార్జి సంగి నాగరాజు,డీసీసీ డాక్టర్ సెల్ సోషల్ మీడియా ఇంచార్జి బదుగు శివ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రజలకు మంత్రి జూపల్లి ఉగాది శుభాకాంక్షలు

### తెలుగువారి వారసత్వపు పండుగ : మంత్రి జూపల్లి



**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో,మార్చి 18(జనంసాక్షి):** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రజలకు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు 'శ్రీ పరాభవ' నామ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది తెలుగువారి వారసత్వపు పండుగ అని అభివర్ణించారు. పండుగలు, ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలు, కళలు జాతిని సజీవంగా నిలుపుతాయని తెలిపారు.వ్యవసాయ సంవత్సరంగా పరిగణించే ఈ ఉగాది రైతులకు, ప్రజలకు అన్ని రంగాల్లో శుభాలను చేకూర్చాలి అని మంత్రి ఆకాంక్షించారు. సమృద్ధిగా పంటలు పండి, ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని అభిలాషించారు. ప్రకృతితో మమేకమై, వ్యవసాయ ఉత్పత్తి సంబంధాల్లో పరస్పర సహకారం ప్రేమాభిమానాలతో పాల్గొనే సబ్బండ వర్ణాలకు, ఉగాది గొప్ప పండగ అన్నారు. ప్రజల శ్రామిక సాంస్కృతిక జీవనంలో.. ఆది పండుగగా ఉగాదికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. రైతన్నల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధితో అనుబంధ రంగాలు, వృత్తులు బలపడి రాష్ట్రంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టమైందని తెలిపారు. జీవితం కష్టసుఖాల సమ్మేళనం, ఉగాది పచ్చడిలోని షడ్రుచుల మాదిరిగానే జీవితంలో ఎదురయ్యే కష్టసుఖాలను సమానంగా స్వీకరిస్తూ ముందుకు సాగాలన్నారు. శ్రీ పరాభవ నామ సంవత్సరంలో తెలంగాణతో పాటు, దేశం మరింత అభివృద్ధి సాధించాలి అని ఆకాంక్షించారు.



## రెడ్డిపల్లిలో పేద ముస్లింలకు రంజాన్ తోఫా

**నర్సాపూర్ (జనంసాక్షి) :** రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో పేద ముస్లింలకు ఈద్ తోఫా కానుకలను బుధవారం గ్రామ సర్పంచ్ పద్మావతి అశోక్ గౌడ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులు అందరికీ రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మహేష్ గౌడ్, భూదేవి, సురేష్ గౌడ్, విష్ణు, లక్ష్మణ్ గౌడ్ పాల్గొనారు

## వరిగుంతం గ్రామంలో ఎల్ఈడి లైట్స్ ఏర్పాటు

### గ్రామ సర్పంచ్ పుట్లగల్లా మోహన్ ఉపసర్పంచ్ బాంచ వీరేశం



**కొల్చారం, మార్చ్ 18, (జనం సాక్షి):** కొల్చారం మండలంలో వరిగుంతం గ్రామం లో గ్రామ సర్పంచ్ పుట్లగళ్ల మోహన్ ఉప సర్పంచ్ బాంచ వీరేశం లు గ్రామంలోఎల్ఈడి లైట్స్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఊర్లో ఎటువంటి దొంగతనాలు జరగకుండా సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. బాడీ మీటింగ్ లో అందరితో మాట్లాడి అంగీకారం తీసుకొని గ్రామాన్ని ముందుకు తీసుకెళ్లడమే తమలక్ష్యంగా చేసుకొని ఉత్తమ గ్రామంగా తీర్చిదిద్దాలి మాలక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు అరిగే రమేష్ నాయకులు, మాజీ జెడ్పిటిసి సంతోష్ మేఘమాల అక్కం గారి శ్రీధర్ ,నీరుడు లక్ష్మణ్ గౌడ్ , లంబాడి చందర్ , సాజిద్ ఖాన్ , భూతి పురం శేఖర్, వడ్ల శీను , దుర్గయ్య , సొసైటీ చైర్మన్ ప్రభాకర్ , దండు ప్రశాంత్ తేజ , శ్రావణ్ కుమార్ , నీరుడి ప్రభాకర్ , తుడుం శీను బిఆర్ఎ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## తీన్మార్ మల్లన్న కలిసిన గొల్లపల్లి రిజర్వాయర్ అఖిలపక్ష నాయకులు

### దండే విజయుడు వనపర్తి జిల్లా కన్వీనర్ పిలుపుమేరకు హైదరాబాదులో కలిసిన నాయకులు



**రేవల్లి, మార్చి 19 (జనంసాక్షి) :** గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ వ్యతిరేక అఖిలపక్ష నాయకులు బుధవారం తీన్మార్ మల్లన్న టీం దండే విజేయుడు వనపర్తి జిల్లా కన్వీనర్ పిలుపు మేరకు గొల్లపల్లి–చీర్కపల్లి రిజర్వాయర్ వ్యతిరేక అఖిల పక్ష పోరాట సమితి సభ్యులు అయిన దొడ్ల రాములు, మదగని రమేష్ యాదవ్, అబ్దుల్ మహమూద్, బంకల సునీల్ కుమార్ హైదరాబాద్ లో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కలిశారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న సానుకూలంగా స్పందించి మాట్లాడుతూ, మన గొల్లపల్లి–చీర్కపల్లి రిజర్వాయర్ అంశం తలా, తోక లేని పనికిరాని ప్రాజెక్టు అని రైతులను, ప్రజలను ముంచే ప్రాజెక్టు అని అన్నారు. అసెంబ్లీ (శాసన మండలి) సమావేశాలు జరుగుతున్న కారణంగా ఇప్పుడు రాలేకపోతున్నందుకు చింతిస్తున్నానని అన్నారు. నేను త్వరలోనే వచ్చి నా సంపూర్ణ మద్దతు ఇస్తాను. గొల్లపల్లి ధర్నా చౌక్ దగ్గరికి వచ్చి రైతులకు, ప్రజలకు వివరంగా ఈ రిజర్వాయర్ గురించి చెబుతానని, తన సంఘీభావం తెలియ చేశారు. గొల్లపల్లి ధర్నా చౌక్ దగ్గరికి తనతో పాటు, రాష్ట్ర స్థాయి నాయకులతో వస్తానని అన్నారు. అనంతరం అఖిలపక్ష నాయకులు మరి కొంత మంది రాజకీయ పార్టీ, వివిధ ప్రజా సంఘాల ముఖ్య నాయకులను కలిశారు. వారు మన ధర్నా చౌక్ కి పూర్తి మద్దతు తెలియచేస్తూ గొల్లపల్లి దగ్గరికి వస్తామని హామీ ఇచ్చారు.

# ఆశల ఉగాది..ఆనందాల వారధి

**సంగారెడ్డి ప్రతినిధి, మార్చు 18 (జనంసాక్షి)**



ఉగాది అంటే షడ్రుచులను రుచి చూపించే ఉగాది పచ్చడి. కష్టం, సుఖం, ఆనందం, విషాదం ఇలా అన్ని రకాల అనుభూతుల సమ్మిళ తమే జీవితం అంటే అనే సత్యాన్ని తెలియజెప్పేదే ఉగాది పచ్చడి. కొత్తగా.. సరి కొత్తగా ఉండాలి.. ఏదైమైనా ఈ ఏడాది ఉద్యోగం కొట్టాలి.. యూనివర్శిటీలో ప్రథమ స్థానంలో నిలవాలి.. ఇలా యువత తమ లక్ష్యాలను జనవరి 1నే నిర్ణయించేసుకుంటున్నారు. అసలు మన తెలుగు సంప్రదాయం ప్రకారం.. మన కొత్త సంవత్సరం వచ్చింది జనవరి 1న కాదు. ఉగాది నుంచే మనకు కొత్త సంవత్సరం ఆరంభం.. మన లక్ష్యాలు నిర్దేశించుకోవాలన్నా, 365 రోజుల్లో మనం ఏమిటో నిరూపించుకోవాలన్నా, ఇదే సరైన సమయం. ఎందుకంటే అసలు తెలుగు సంవత్సరాది ప్రారంభమయ్యేది నేడే. ఉగాది రోజే మనకు హ్యాపీ న్యూ ఇయర్. యువతీ యువకులారా ఇకనైనా మారండి.



**ఆశల ఉగాది :** ఆది పండుగ.. ఆనందాల పండుగ ఉగాది. భాష, సంస్కృతి, సంప్రదాయలకు ప్రతిబింబంగా నిలిచే వేడుక. పంచాంగ శ్రవణంతో భక్తిభావం పెంపొందింది. జీవితం షడ్రుచుల సంగమం అని తెలిపే పర్వదినం ఉగాది. ఈ పండుగ అన్నదాతల మోములో నవ్వుల సిరులు పండించాలని, మహిళల బతుకులో విజయఢంకా మోగించాలని, విద్యార్థు లు ఉన్నత శిఖరాలు చేరేందుకు బాస టగా నిలవాలని కోరుకుంటూ శ్రీపరాభవ నామ సంవత్సరానికి మనసారా స్వాగతం పలుకుదాం..

**శుభదినం :** ఉగాది పర్వదినాన్ని ప్రజలు శుభదినంగా భావిస్తారు. అన్ని కార్యాలకు మంచి జరుగుతాయని ప్రజలకు విశ్వాసం. జిల్లాలో విభిన్న సంస్కృతిలో ప్రజలు ఉగాది పర్వదిన వేడుకలు జరు పుకుంటారు. రైతులంతా ఉగాది సంప్ర దాయాన్ని పాటించి పండుగ జరుపుకుంటారు. పల్లెల్లో తెల్లవారుజామున నుంచే కొత్త సంవత్సరం సందడి ప్రారం భమవుతుంది. నువ్వుల నూనెలతో తలంటు స్నానం చేసి, వాకిళ్లలో కల్లాపి చల్లుతారు. ఉగాదితోనే రైతులు ఖరీఫ్ పనులకు శ్రీకారం చుడతారు.

**అనవాయితీగా పంచాంగ‌శ్రవణం :** ఉగాది పండుగ రోజున సాయంత్రం దేవాలయాలు, ఇతర వేదికలపై పంచాంగ శ్రవణం నిర్వహించడం అన వాయితీగా వస్తోంది. పంచాంగం అంటే ఐదు అంగములు అని అర్థం. తిథి, వారం, నక్షత్రం, యోగం, కరణంలే పంచాంగాలు. పంచాంగాన్ని ఉత్తరాభి ముఖంగా కూర్చుని వింటే శుభం జరుగుతుందని పండితుల అభిప్రాయం. పంచాంగ శ్రవణం సందర్భంగా కొత్త సంవత్సరంలో రాశిఫలాలు, గ్రహస్థితులు ఎలా ఉన్నాయో పండితులు వివ రిస్తారు. పూర్వకాలంలో పంచాంగ శ్రవణంలో వ్యవసాయానికి సంబంధించిన సమాచారాన్ని పండితులు రైతులకు తెలిపేవారు. ఇంగ్లిషు క్యాలెండర్ వాడు తున్నప్పటికి శుభకార్యాలు, పితృదేవ తారాధన వంటి విషయాల్లో మాత్రం పంచాంగాన్ని ప్రామాణికంగా తీసు కుంటాం.

**ఆరోగ్యానికి ఔషధం :** మామిడి ముక్కలు, బెల్లం, ఉప్పు, కారప్పొడి, చింతపండు, వేపపూలతో చేసిన పచ్చడిని ఉగాది రోజున అందరూ ఆరగిస్తారు. ఇందులో ఉప్పు, కారం, తీపి, పులుపు, చేదు, ఒగరు అనేషడ్రుచులు ఉండడంతో అవి ఆరోగ్యప రంగానూ మేలుచేస్తాయి. ద్వేషం,సంతోషం, దుఃఖం వంటి భావోద్వేగాలకు ఇవి సంకేతంగా నిలుస్తాయి. జీవితంలో ఎప్పుడు సంతోషం మాత్రమే ఉండదని, మాధుర్యం మాత్రమే తొనికిస లాడదని, కష్టాలు కలిపి ఉంటాయని దీని అర్థం. దీనికి పొంగిపోక, కుంగిపోక సమదృష్టిలో ఉండాలని ప్రభోదిస్తుంది. ఇలా శాస్త్రీయంగాను పచ్చడికి ప్రత్యేకత ఉంది.

**మార్కెట్లో సందడి :** ఉగాది పర్వదినాన్ని పురస్కరించు కుని సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా మార్కెట్లో సందడి నెలకొంది. పూలు,పండ్లు కొనుగోలులతో సందడి నెలకొంది. మామిడి కాయలు, మామిడి ఆకులు, వేపపూత, చెరకు గడలు అమ్మకానికి పెట్టారు.ఆయా పట్టణాలలోని ముఖ్య కూడళ్ళలో గ్రామాల నుంచి ఉగాది పండగకు అవసరమైన వాటిని విక్రయిస్తారు.

**లక్ష్య సాధనకు నాంది ఈ ఉగాది : విద్యార్థులు అనురిక,అలంక్రిత**



ఎన్నో ఆశలతో ఇంటర్ లోకి అడుగుపెట్టిన మాకు ఈ సంవత్సరాది కొత్త అనుభూతిని మిగులుస్తుందనుకుం టున్నాం. ఈ సంవత్సరంలో మా లక్ష్యానికి తుది అంకాన్ని పూర్తి చేసేందుకు ఈ సంవత్సరమే నాంది కా వాలని ఆకాంక్షిస్తున్నాను.ఈ కొత్త సంవత్సరంలో మేము చదువుకున్న డానికి మంచి ఫలితాలు వస్తాయని ఆశిస్తున్నాం.

**సంస్కృతికి దర్పణం పట్టేది ఉగాది : చిన్న చెల్మెడ సర్పంచ్ రుద్ర గాయత్రి**



ఉగాది పండుగ తెలుగు సంస్కృతి, సప్రదాయా లకు దర్పణం పడుతుంది. ఉగాది రోజున ఆరు రుచుల సమ్మేళనంతో పచ్చడి తయారు చేస్తారు. జీవితంలో కలిగే కష్టసుఖాలకు ఒడిదుడుకులకు తట్టుకునే శక్తి దేవుడు ప్రసాదించాలన్నదే ఉగాది పచ్చడి ఇచ్చే సందేశం. అతిథి దేవోభవ అనే తెలుగు సంప్రదాయం కలకాలం కొనసాగాలి.ఈ కొత్త సంవత్సరం ఉగాది నుండి ప్రజలకు అంత మంచి జరగాలని కోరుకుంటున్నాను.

# శ్రీ పరాభవ నామ సంవత్సరంలో అందరికీ శుభం కలగాలి

## నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో,మార్చి 18(జనంసాక్షి):** తెలుగు నూతన సంవత్సరాది శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ జిల్లా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గురువారం జరుపుకోనున్న తెలుగు నూతన సంవత్సరాన్ని అన్ని వర్గాల ప్రజలు ఆనందోత్సాహాలతో, సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఉగాది పచ్చడిలో ఉండే ఆరు రుచులు మన జీవితంలోని ఆరు భావాలను సూచిస్తాయని ఆయన పేర్కొన్నారు. తీపి, చేదు, వగరు, పులుపు వంటి రుచుల సమ్మేళనమే ఉగాది పచ్చడి అని, ఇది మన జీవితం కూడా ఎన్నో అనుభవాల సమాహారమని తెలియజేస్తుందని చెప్పారు. తెలుగు ప్రజలకు ఉగాది పండుగకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉందని శ్రీ పరాభవ నామ సంవత్సరంలో జిల్లా మరింత ప్రగతి సాధించాలని, ప్రజలు సుఖసంతోషాలతో, ఆనందోత్సాహాలతో జీవనం సాగించాలని, ప్రతి ఒక్కరికీ శుభాలు కలగాలని, భోగభాగ్యాలతో ఆనందంగా జీవించాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

# ఘనంగా ఇఫ్తార్ విందు

## కౌన్సిలర్ పొన్న రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో..



**సంగారెడ్డి టౌన్ మార్చి 18 (జనంసాక్షి) :** సంగారెడ్డి పట్టణంలోని 12వ వార్డులో రమజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ విందు కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కౌన్సిలర్ పొన్న రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా, కాలనీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ ఇఫ్తార్ విందులో కాలనీ సభ్యులు ఇంతియాజ్, దస్తగిరి, ముస్తఫా, ఖయ్యూం, జానీ, అజ్గర్, షరీఫ్ తదితరులు పాల్గొని ఏర్పాట్లలో చురుకుగా వ్యవహరించారు. యువకులు మరియు పెద్దలు కలిసి సామూహికంగా కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషంగా నిలిచింది. రమజాన్ పవిత్రతను ప్రతిబింబిస్తూ అందరూ కలిసి ప్రార్థనలు చేసి, సౌహార్ద వాతావరణంలో ఉపవాస విరమణ (ఇఫ్తార్) చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. మత భేదాలు లేకుండా అందరూ ఒకే వేదికపై కలుసుకుని పాల్గొనడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మొత్తంగా, 12వ వార్డులో నిర్వహించిన ఈ ఇఫ్తార్ విందు సామరస్యానికి నిదర్శనంగా నిలిచింది.





# పోతంశెట్టిపల్లి శివారులోని హనుమాన్ బండల్ వద్ద కారు ఆటో ఢీ

## పోతంశెట్టిపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు మృతి

**కొల్చారం, మార్చ్ 18, (జనం సాక్షి):** కొల్చారం మండలం పరిధిలోని పోతంశెట్టిపల్లి గ్రామం శివారులో ఉన్న హనుమాన్ బండల్ వద్ద కారు–ఆటో ఢీకొన్న ఘటనలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన విషాదకర సంఘటన చోటు చేసుకుంది.

పోతంశెట్టిపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినారు. మరో కొందరు గాయపడినట్లు తెలిసింది. గాయపడిన వారిని స్థానికులు వెంటనే సమీప ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు



**మునిపల్లి మార్చు 18( జనం సాక్షి)** : మతసామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందులు కొనసాగుతున్నాయని పెద్దచెల్మెడ సర్పంచ్ రాధాబాయి జోషి పేర్కొన్నారు. బుధవారం పెద్ద చెల్మెడ మదీనా మస్జిద్‌లో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు అనంతరం పండ్లు ఫలహారాలతో ఉపవాస దీక్షలను విరమింపజేశారు. ఇఫ్తార్ విందుకు హాజరైన సర్పంచ్ తో పాటు నాయకులకు మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు బాలకృష్ణ జోషి, విజయకుమార్ జోషి, పెంటయ్య గుప్తా, అంజిరెడ్డి, భూషయ్య స్వామి, చిన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సంగారెడ్డి టౌన్ మార్చి 18 (జనం సాక్షి) :** సంగారెడ్డి నియోజకవర్గం మరియు జిల్లా ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలు, ఆనందాలు, విజయాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. తెలుగు నూతన సంవత్సరాది అయిన ఉగాది పర్వదినం ప్రతి ఇంటిలో సుఖసంతోషాలు నింపాలని, రైతులకు పంటలు బాగా పండాలని, యువతకు మంచి అవకాశాలు కలగాలని ఆయన కోరుకున్నారు. ప్రజలందరూ ఐక్యంగా, సంతోషంగా పండుగను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే సంగారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు కృషి కొనసాగిస్తానని తెలిపారు. ఈ ఉగాది పర్వదినం అందరికీ ఆరోగ్యం, ఐశ్వర్యం, సంతోషం తీసుకురావాలని ఆకాంక్షించారు.